# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 ఆదివారం 12 జనవరి2025

Digital Edition


# ధరణి పేరుతో
## ఒక కుటుంబమే లాభపడింది!

ప్రజా గొంతుక డెస్క్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో దివ్యాంగులకు 70 లక్షల రూపాయల విలువ గల 675 పరికరాలను అందజేయడం సంతోషదాయకంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు.మనుషులలో కల్మషం లేని వారంటే, వారు కేవలం దివ్యాంగులే.. ఐదు సంవత్సరాలలో సిరిసిల్ల కలెక్టరేట్ కు ఒక్కసారి కూడా రాలేదు.. గతంలో ఎవరైనా కలెక్టర్ పిలిస్తే బదిలీ అయ్యే భయం ఉండేది అన్నారు. అటెండర్ పార్లమెంట్ సభ్యుడు కావొచ్చు.. కానీ, ఎంపీ అటెండర్ కాలేదు అని ఆయన తెలిపారు. ఇక, కబ్జా అయిన భూమిని స్వాధీనం చేసుకొని దివ్యాంగులకు కాలనీ కట్టించాలి.. ఇష్టారీతిన మాట్లాడితే సమాజం గుర్తించదు అన్నారు. అయితే, వేములవాడ రాజన్న ఆలయంలో ప్రసాదం స్కీం రాకుండా గతంలో అడ్డుకున్నారు అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చెప్పారు. నా పదవి ప్రజలు పెట్టిన బిక్ష.. వారి అభివృద్ధికి మా తోడ్పాటు ఉంటుంది.. అలాగే, ధరణి పేరుతో కొంప ముంచారు.. ఈ ధరణితో ఒక కుటుంబంతో పాటు కొందరే లాభపడ్డారు అని వెల్లడించారు. దళితులకు ఇచ్చిన భూముల్లోనే శ్మశానాలు, పోలీస్ స్టేషన్లు, ఫైర్ స్టేషన్లు ప్రభుత్వ కార్యాలయాలు కట్టారు.. కబ్జాకు గురైనా భూములు స్వాధీనం చేయడంలో అధికారులు వెనకడుగు వేయొద్దు.. మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని బండి సంజయ్ తెలిపారు.



# సీఎం ప్రోద్భలంతోనే దాడులు :



ప్రజా గొంతుక డెస్క్ యదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పైన కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కల్వకుంట్ల కవిత ఖండించారు.కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏ లోనే ద్వేషం, హింస, విధ్వంసం ఉందని కవిత మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్భలంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారని విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు ఇలాంటి హింసాత్మక చర్యలకు పాల్పడటం దుర్మార్గమని స్పష్టం చేశారు. ఈ దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు.రాహుల్ గాంధీ వల్లించే మొహబ్బత్ కి దుకాన్ ఒక బూటకమని తేటతెల్లమైందని.. అది విద్వేషం, హింసను ప్రేరేపించే దుకాణమని కవిత ధ్వజమెత్తారు. ఇలాంటి హింసా రాజకీయాలను తెలంగాణ తిరస్కరిస్తుందని, హింసకు రాజకీయాలను తెలంగాణ తిరస్కరిస్తుందని, హింసకు విధ్వంసకర చర్యలకు తెలంగాణలో తావు లేదని తెలిపారు. కాంగ్రెస్ తన యువజన విభాగాన్ని గూండాల విభాగంగా తీర్చిదిద్దుతోందని మండిపడ్డారు.

# హైవేపై భారీగా పెరిగిన రద్దీ..



ప్రజా గొంతుక డెస్క్ సంక్రాంతి పండుగ నేపథ్యంలో నగర వాసులు పల్లెబాట పట్టారు. విద్యా సంస్థలకు సెలవులు రావడంతో తమ కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ నుంచి భారీ సంఖ్యలో ప్రజలు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని తమ స్వగ్రామాలకు పయనమవుతున్నారు.క్రమంలో నగరంలోని ప్రధాన కూడళ్లు ప్రయాణికులతో రద్దీగా మారాయి. ముఖ్యంగా ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్ సుఖ్ నగర్ బస్టాండ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. కూకట్ పల్లి, ఎల్బీ నగర్ ప్రధాన కూడళ్లలో సొంత గ్రామాలకు వెళ్లేందుకు వచ్చిన వారితో రద్దీగా మారాయి.హైదరాబాద్ నుంచి జిల్లాలకు వెళ్లే మార్గాల్లో వాహనాల రద్దీ పెరిగింది. శుక్రవారం మధ్యాహ్నం నుంచే హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై టోల్ ప్లాజాల వద్ద వాహనాల రద్దీ పెరిగింది. చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద 10 టోల్ బూత్ ల ద్వారా ఏపీ వైపు వెళ్తున్న వాహనాలను పంపిస్తున్న సిబ్బంది.. హైదరాబాద్ వైపు వచ్చే వాహనాలను ఆరు గేట్ల ద్వారా పంపిస్తున్నారు. సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం రద్దీ మరింత పెరిగింది. చౌటుప్పల్ కూడలిలో అండర్ పాస్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇవాళ (శనివారం), రేపు (ఆదివారం) రద్దీ మరింత పెరుగుతుందని పోలీసులు భావిస్తున్నారు. రద్దీ దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాలను పోలీసులు సూచిస్తున్నారు.

# పడిపోయిన ఎర్ర బంగారం ధరలు

ప్రజా గొంతుక డెస్క్ రెండు సంవత్సరాల క్రితం ఓరుగల్లు మిర్చి రైతులకు పసిడి ధరలను అందించింది. మిర్చి ధరలు ఆకాశాన్ని తాకిన సమయంలో రైతులు పండగ చేసుకుంటూ ఆనందంతో మునిగిపోయారు.కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. మిర్చి ధరలు ఒక్కసారిగా పడిపోయి రైతులను తీవ్రంగా ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఓరుగల్లు మిర్చి యార్డ్, ఏనుమాముల మార్కెట్ యార్డ్ ప్రాంతీయంగా మాత్రమే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా ప్రసిద్ధి పొందింది. ఎప్పటికప్పుడు దేశ విదేశీ వ్యాపారులు మిర్చి కొనుగోలు కోసం ఇక్కడికి వస్తుంటారు. కానీ ఈ ఏడాది పరిస్థితి మాత్రం మారిపోయింది.ఇప్పుడు, వర్షం పడింది కానీ ధరలు మాత్రం పడిపోవడం రైతులకు భారీ నష్టాన్ని కలిగిస్తోంది. ఉత్తర తెలంగాణ నుంచి వరంగల్, ఓరుగల్లు మిర్చి తరలించి వాణిజ్య కేంద్రాల్లో అమ్ముతున్నారు. అయితే, ఇప్పుడు మార్కెట్లో మిర్చి ధరలు కేవలం డిమాండ్ తగ్గిన కారణంగా నష్టపోతున్నాయి. 2022లో ఓరుగల్లు మిర్చి ధర ప్రపంచ రికార్డు స్థాయికి చేరింది, 96 వేల రూపాయలు క్వింటాకు పలికిన ధరలు ఇప్పుడు కేవలం 15 వేల రూపాయల వద్ద మాత్రమే ఉన్నాయి. 341 రకం మిర్చి ధరలు కూడా పడిపోయి రైతుల మనోభావాలను గాయపరుస్తున్నాయి.




## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై భట్టి కీలక వ్యాఖ్యలు

ప్రజా గొంతుక డెస్క్ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తూ.చ తప్పకుండా ఖర్చు చేసే బాధ్యత నాది అని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు.ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల ఖర్చులు చేస్తున్నారా లేదా అనే అంశంపై ఇప్పటికే అధికారుల నుంచి నివేదిక కోరామన్నారు. నివేదికలు వచ్చాక పక్కాగా అమలు చేసే బాధ్యత ఈ ప్రభుత్వానిదన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావడంతోనే తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఖర్చు చేసుకోగలిగామని ఈ విషయాన్ని మీరంతా వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. శనివారం నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ లో ఆదివాసీ సాధికారత శిక్షణ ముగింపు కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి విక్రమార్క.. ఆదివాసీల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో చట్టాలు తెచ్చింది. వాటిని అమలు చేయించుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో హక్కులతో పాటు మా స్వేచ్ఛను కోల్పోయామని రాష్ట్ర ప్రజలు కోరి ఈ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. మీరే ఈ ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలన్నారు. గత పదేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం ఇండ్ల పంపిణీ బంద్ చేశారు. కానీ మేము మళ్లీ ప్రారంభిస్తున్నామన్నారు. అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ఇస్తామని ఎస్సీ, ఎస్టీలకు అదనంగా మరో రూ.1 లక్ష ఇవ్వబోతున్నామన్నారు.

### కొండపోచమ్మ సాగర్ ఘటనపై
## కేటీఆర్, హరీష్ రియాక్ట్..



ప్రజా గొంతుక డెస్క్ కొండపోచమ్మ సాగర్‌లో ప్రమాదవశాత్తు ఐదుగురు యువకులు మరణించడం పట్ల ఆవేదన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్%ా% యువకుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.యుక్త వయసులోనే యువకులు అకాల మరణం చెందడం కుటుంబాలకు తీరని లోటు.. తీవ్ర విషాదంలో ఉన్న ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలి అని కోరారు కేటీఆర్.అటు సిద్దిపేట జిల్లా కొండపోచమ్మ సాగర్ లో హైదరాబాద్ కు చెందిన ఐదుగురు యువకులు గల్లంతై మృతి చెందడం పట్ల మాజీమంత్రి హరీశ్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువకులు అకాల మరణం చెందటం మనస్సును కలిచి వేసిందన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు కోరారు. పండుగ వేళ బిడ్డల్ని కోల్పోయి బాధలో ఉన్న కుటుంబాలకు రూ. 15 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# సంక్రాంతికి టీజీఎస్ఆర్టీసీ స్పెషల్ బస్సులు!

ప్రజా గొంతుక డెస్క్ సంక్రాంతికి పండగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భారీ సంఖ్యలో బస్సు సర్వీసులను నడిపేందుకు సిద్ధమైంది.ఈ పండగకు 6432 ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. జనవరి 10, 11, 12 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో ఆయా రోజుల్లో ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచుతోంది.ఆ తర్వాత సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు తిరిగి నగరానికి వచ్చేందుకు రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తోంది. ఇక, హైదరాబాద్‌లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడుపుతోంది.జనవరి 10, 11, 12 తేదీలతోపాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 19, 20 తేదీల్లోనూ సవరించిన ఛార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సులు మినహా రెగ్యూలర్ బస్సుల్లో సాధారణ ఛార్జీలే అమల్లో ఉంటాయి. ఇక, రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా సంక్రాంతికి నడిపే పెల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుంది.



## పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వాదం

ప్రజా గొంతుక/ కేసముద్రం /జనవరి /11

కేసముద్రం మండల కేంద్రానికి వచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు గౌరవనీయులు శ్రీ వేం నరేందర్ రెడ్డి వద్ద పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్న లియువజన కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్

## భారతీయ జనతా పార్టీ బిజెపి అధ్యక్షుడిగాఏకగ్రీవంగా ఎన్నిక

ప్రజా గొంతుక జనవరి 11 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



భారతీయ జనతా పార్టీ దేవరకొండ మునిసిపాలిటీ బిజెపి అధ్యక్షులుగా ఈరోజు నన్ను ఎన్నుకోవడం జరిగింది వారు మాట్లాడుతూఈ యొక్క ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు సీనియర్ నాయకులకుమండల నాయకులకు దేవరకొండ బూతు అధ్యక్షులకు కార్యకర్తలకు నా యొక్క ధన్యవాదములు తెలుపుకుంటూ నేను దేవరకొండ మున్సిపాలిటీలో పార్టీలో ప్రతి ఒక్కరిని కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం పనిచేసి రేపు వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో అందరి సహకారంతోఎక్కువ మంది కౌన్సిలర్లను గెలిపించే ప్రయత్నం చేస్తానని వారన్నారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, జనవరి 11:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, చిన్న గొట్టిముక్కల గ్రామానికి చెందిన పాంబండ ఆగమయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పులిమామిడి నవీన్ గుప్తా 5,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎత్తేశాం, హరి గౌడ్ , పానుగంటి అంజనేయులు, నాగరాజు, వెంకటేష్, షేక్ అలీమ్, ఆదిల్, షఫీ, రెహాన్, నవీన్, సమీర్, జనార్ధన్, ఆంజనేయులు, పాల్గొనడం జరిగింది.

## మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం.

అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జనవరి 11:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,అల్లిపూర్ గ్రామానికి చెందిన పిట్ట నాగరాజు ప్రమాదవశాస్తు శు క్రవారం యాక్సిడెంట్ కావడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 10,000 పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.అదే గ్రామానికి చెందిన కమ్మరి దుర్గాప్రసాద్ ప్రమాదవశాస్తు యాక్సిడెంట్ లో మృతి చెందిన ఆ కుటుంబాన్ని పరామర్శించినా ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 10,000 పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సాదు రాములు పిట్ల శ్రీనివాస్ పిట్ల కుమార్,చింతకాయల యాదయ్య ,గోపాల్ ,సాదు శీను, అభిలాష్,దుబ్బ రాములు తదితరులు పాల్గొన్నారు.



## లింగోజిగూడ తండాలో మహేష్ గుప్త ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజాగొంతుక న్యూస్, జనవరి 11:

మెదక్ జిల్లా. శివంపేట మండలం లింగోజిగూడ తండాలో ఇటీవల ప్రమాదంలో మరణించిన మాలోత్ చంద్రనాయక్ కుటుంబాన్ని పరామర్శించి 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయం, కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మరణించిన మాలోత్ అమ్ర నాయక్ కుటుంబాన్ని పరామర్శించి 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన మండల ప్రముఖ సంఘ సేవకులు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు చింత స్వామి, లింగాజిగూడ గ్రామ మాజీ సర్పంచ్ మాలత్ రవి, శంకర్, గోపాల్, తెలుగులో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బుర్ర ఆంజనేయులు గౌడ్, పిల్లి శివకుమార్, సంద్ర సుదర్శన్ తాండ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.



## మరో వివాదంలో ఇరుక్కున్న అల్లు అర్జున్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఆయన నటించిన 'పుష్ప-2' సినిమా ప్రీమియర్ షోస్ రోజున ఎటువంటి సమాచారం లేకుండా సంధ్య థియేటర్ దగ్గరకు వెళ్లడంతో అక్కడ భారీ తొక్కిసలాట ఏర్పడింది. ఈక్రమంలో రేవతి అనే ఓ మహిళ మరణించారు. రేవతి కుమారుడు శ్రీతేజ్ ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రి పాలయ్యాడు. ఈ విషయంలో అల్లు అర్జున్‌తో పాటు, సంధ్య థియేటర్ యాజమాన్యంపై కూడా కేసులు నమోదయ్యాయి.ఈ ఘటనలో అల్లు అర్జున్‌పై ఎఫ్ఐర్ నమోదు కావడంతో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఒకరాత్రి ఆయన చర్లపల్లి జైలులోనే గడపాల్సి వచ్చింది. భారీ ట్విస్ట్‌ల మధ్య అల్లు అర్జున్ బెయిల్‌పై బయటకు వచ్చారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో నాంపల్లి కోర్టు అల్లు అర్జున్ కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. రూ.50 వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. సాక్షులను ప్రభావితం చేయవద్దని, కేసును ప్రభావితం చేసేలా మాట్లాడవద్దని స్పష్టం చేసింది.అలాగే రెండు నెలల పాటు ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీసుల ముందు వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆదేశించింది. అయితే తాజాగా అల్లు అర్జున్ మరో వివాదంలో చిక్కుకున్నారు. ఆయన ఓ మీమ్‌కు లైక్ చేశారు. అదే ఇప్పుడు ఆయన్ను వివాదంలోకి నెట్టింది. పుష్ప 2 ప్రస్తుతం బాహుబలి 2 రికార్డుల్ని బ్రేక్ చేసింది. ఈ విషయాన్ని జాతర ఎపిసోడ్‌ను పెట్టి ఓ రీల్ చేశారు. అందులో బాహుబలిని ఎగిరి తన్నిన్నట్టుగా ఆ మీమ్ ఉంది. అలాంటి మీమ్‌ను అల్లు అర్జున్ లైక్ చేశాడు.దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ అల్లు అర్జున్‌పైఫైర్ అవుతున్నారు. అప్పుడున్న రేట్లు ఏంటి? ఇప్పుడున్న రేట్లు ఏంటి?




## కే. జే.ఏసుదాస్ - జన్మదిన దినోత్సవం..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

సరిగమల సత్సంగ గమకాల చరణం పల్లవిల వరస క్రమాలు సంగీత వాయిద్య కారునికి దీటైన పదాల రచయిత రాత పై రాజీ లేని నిగూఢత్వం భాష పై కల మమకారపు లోగిల్లు ఔన్నత్యపు అల్లికపై ఆరాటం తదనుగుణంగా తాత్పర్యపు అంశాలు సమాజపు సంశ్లేషణాత్మకమైన ఆలోచనలు రీతిగా ఎంచుకున్న మెచ్చబడిన గొంతును జీవిత కాలమంతా ప్రదర్శించిన స్వరాలు స్వచ్ఛతకు సరిగమపదనిసల సారాంశపు నాణ్యతకు దీపం వెలిగించిన దిశాలి వినమ్రమమైన విస్ఫోటకాల రాగపు చిరుజల్లులు చిందించిన చిత్రరంగపు చిరస్మరణీయుడు ప్రేక్షక శ్రోతలపై శోధించే తత్వపు శ్లోకానివి మార్మోగించే ముద్ర సత్కారాల భాండాగారం తరాల రాగపు గురువు సంగీత శ్లోకపు కేంద్ర బిందువు పద్మ విభీషణుడు శ్రీ కే జే ఏసుదాస్ జీవితపు రాగాల జనించిన లోకముపై సంగీతపు ముద్ర!!

ఇట్లు, రేఖల ప్రభాకర్ డి ఈ ఈ



## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్.
వలిగొండ జనవరి 11 ప్రజా గొంతుక ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ మండల కమిటీ అధ్యక్షులు గాజుల యాదగిరి అధ్యక్షతన శనివారం.జరిగిన సమావేశంలో.జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ రాష్ట్ర కార్యదర్శి మంటి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని వారన్నారు అలాగే ఉద్యమకారుల జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా జేరిపోతుల కరుణాకర్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నియామ పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మహిళా జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి జిల్లా మహిళఅధ్యక్షురాలు చేర్యాల సుగుణమ్మ కొత్త రామచంద్ర రు. పబ్బు లక్ష్మయ్య. ఏ స్వామి గంధ మల్ల గోపాల్ మండల కమిటీ. మంట్టి లింగయ్య మొగిలి పాక నరసింహా జోగు యాదయ్య నకిరేకంటి నరసింహా. నల్లబోలు వెంకటేశం భూపతి రాములు. తదితరులు పాల్గొన్నారు



## దేవరకొండ ఏ ఎస్ పి కి శుభాకాంక్షలు రామావత్ రమేష్ నాయక్

ప్రజా గొంతుక జనవరి 11 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్లగొండ

దేవరకొండ నూతన ఎఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పి మౌనిక ఐ పి యస్ బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు రమావత్ రమేష్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ ఎనకబడిన గిరిజన ప్రాంతానికి ఒక ఐపీఎస్ ఆఫీసర్ ఏఎస్పీగా రావడం ఎంతో సంతోషకరమని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ది శెట్టి సత్యం, బోడ యాదయ్య, తరి గోవర్ధన్, మూడవత్ జగ్రు నాయక్, గంటేల ఆంజనేయులు, అటికేశ్వరం దయాకర్, రవి నాయక్, శ్రీను నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలికి వసుధ ఫౌండేషన్ చేయూత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా


భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాచలం కు చెందిన హెూంగార్డు ఎం.సత్యనారాయణ సతీమణి,బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలు ఎం.రమ కు వసుధ ఫౌండేషన్ చేయూతనందించింది.అత్యవసరంగా ఆమెకు చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ ను ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇందుకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు సానుకూలంగా స్పందించి రూ.10,000 చెక్ రూపంలో అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస రాజును కోరారు.ఈ క్రమంలో కు ఇందుకు సంబంధించిన చెక్కును ఆమె భర్త హెూంగార్డు సత్యనారాయణ కు భద్రాచలం ఏ.ఎస్.పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఏజెన్సీలో విద్యా వైద్య రంగాలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు.భవిష్యత్తులో సైతం ఇటువంటి సేవలను మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు.బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలు రమ కు వసుధ ఫౌండేషన్ ఇప్పటికే రూ.20 వేలు చికిత్స కోసం అందజేయగా రెండో విడతగా రూ 10 వేలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, సభ్యులు పివీ సత్యనారాయణ, ఎస్కే షరీఫ్ పాల్గొన్నారు.



# సాయిబాబా దేవాలయంలో ఘనంగా ఆర్గానిక్ ప్రాడక్ట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం

ప్రజా గొంతుక జనవరి 11 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ






ఇందిరాగాంధీ అవార్డు గ్రహీత లోకసాని పద్మా రెడ్డిశ్రీ షిరిడి సాయిబాబా జ్ఞాన సరస్వతి దేవి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆర్గానిక్ ప్రాడక్ట్స్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో కుంకుడుకాయల ఇతర ప్రకృతి ఉత్పత్తులతో తయారుచేసిన షాంపూ, డిష్ వాషర్, ఫ్లోర్ క్లీనర్, హ్యాండ్ వాష్ డెంటల్ మౌత్ వాష్, దోమల లోషన్స్ వ్యవసాయ కు సంబంధించిన ఫర్టిలైజర్, పెస్టిసైడ్, పగస్ సైడ్, ఎరువులు, స్వతగా తయారు చేసిన వివరాలను లోకసాని పద్మా రెడ్డి మాట్లాడుతూ.. ఆవుల మలమూత్రం పెండ ఆర్గానిక్ ఎరువులతో 12 ఎకరాలలో కుంకుడు చెట్లను 15 సంవత్సరాల నుండి పెంచుతున్నారని అన్నారు రైతులకు సూచించిన కుంకుడు చెట్లను పెంచే విధానాన్ని అధిక దిగుబడి ఎలా రావాలని రైతులకు వాటి ద్వారా అనేక లాభాలు ఉన్నాయని అన్నారు రైతులకు అగ్రికల్చర్ విద్యార్థులకు దానిపై అవగాహన పెంచుతున్నారు. అని అన్నారు ఎంతోమంది సైంటిస్టులు రైతులు నాయకులు సందర్శించి కుంకుడు చెట్టు తోటను వాటి వివరాలను తెలుసుకుంటున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అగ్రికల్చర్ కమిషన్ నెంబర్ నారాయణరెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్, ఎస్ ఎల్ బి సి మాజీ డిప్యూటీ ఇంజనీర్ శ్యాంప్రసాద్ రెడ్డి, లింగారెడ్డి, దామోదర్ రెడ్డి కోదండ రెడ్డి గురూజీ స్వామి, కేవీయన్ రెడ్డి,శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం అధ్యక్షులు ఇల్లందుల శ్రావణ్ కుమార్ జనార్దన్, ఇమ్మడి భద్రయ్య, నీల బుచ్చయ్య, బెజవాడ నరేందర్, అల్వాల్ రెడ్డి జనార్ధన్ రెడ్డి, దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, దేవరకొండ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ వున్న వెంకటేశ్వర్లు షిరిడి సాయిబాబా దేవాలయం ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# లక్ష డబ్బులు వేయి గొంతులు మహా ప్రదర్శనకు మాదిగలంతా తరలి రావాలి

ఎమ్మార్పీఎస్ నాయకులు : తుడు వెంకటేష్ పోతుగంటి సాంబరాజు గజ్జి సదయ్య
ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జనవరి 11




హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తీర్పును సుప్రీంకోర్టు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులో ఫిబ్రవరి 7న మందకృష్ణ మాదిగ చేపట్టిన లక్ష డబ్బులు వేల గొంతులు మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డప్పు కళాకారుల గ్రామ కమిటీని వేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుడుం వెంకటేష్ ఆధ్వర్యంలో పత్తిపాక గ్రామ కమిటీ అధ్యక్షుడు పోతుగంటి సాంబరాజు కమిటీని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా సాంబరాజు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేయకుండా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసనగా ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాద్ కేంద్రంగా వేల గొంతులు లక్ష డప్పులతో మహా ప్రదర్శనకు గ్రామ గ్రామాన మాదిగలంతా ఒకే తాటిపై వచ్చి మన హక్కును సాధించుకొనుటకు ప్రతి ఒక్కరూ కూడా పనిచేయాలని ప్రతి గ్రామంలో డప్పు కళాకారులతో మాదిగలంతా చైతన్యమై ఫిబ్రవరి 7న పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు గ్రామ డప్పు కళాకారుల అధ్యక్షుడిగా తుడుం చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా గజ్జి సాగర్, ధైనంపెల్లి నిఖిల్ ప్రధాన కార్యదర్శి గా తప్పెట్ల మహేందర్ ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గజ్జి సదయ్య ,కత్తి వెంకటేష్, ధైనంపెల్లి ప్రదీప్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ, ఇండ్లు. రైతు భరోసా లాంటి ప్రభుత్వ పథకాలకు క్షేత్ర స్థాయి లో అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. కలెక్టర్ ఆదేశాలు.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 11/01/25.





రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు క్షేత్ర పరిశీలన, జాబితా తయారీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా కార్యక్రమం క్రింద ఈ నెల 15 నాటికి సన్నాహక ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. గుట్టలు, రోడ్లు, నలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములన పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 16 నుండి 20 వరకు క్షేత్ర పర్యటన చేసి డేటా సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామ సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూమిలేని వ్యవసాయ కూలీలు కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పథకం క్రింద పనిచేసిన డేటా ను సిద్ధం చేయాలనీ తెలిపారు. ఆధార్ నెంబర్ మ్యాపింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభలో చర్చించి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారు, గతంలో రేషన్ కార్డుల కొరకై దరఖాస్తు చేసుకున్న వారి డేటా ను సిద్ధం చేయాలనీ తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని తెలిపారు. తుది నిర్ణయం గ్రామ, వార్డు సభలో చర్చించడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే రేపటి లోగా పూర్తి చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఎంపీడీఓ లు, మున్సిపల్ కమీషనర్ లు 5% సూపర్ చెక్ చేయాలని అన్నారు. ప్రతీ నియోజక వర్గానికి 3500 ఇళ్లు కేటాయించడం జరుగుతుందని,ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, %ణ% శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బీజేపీ నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కెఎల్ఆర్

అందరికీ సముచిత స్థానం కల్పిస్తామన్న కిచ్చెన్న మహానగరం అభివృద్ధికి అన్నిపార్టీలు కలిసిరావాలన్న లక్ష్మారెడ్డి.
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం జనవరి 11 చిక్కిరి.శ్రీకాంత్





మహేశ్వరం నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ ఇన్ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామం నుంచి బీజేపీ నాయకులు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు.వీరందరికీ మూడురంగుల కండువాలు కప్పి పార్టీలోకి కేఎల్ఆర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ లో చేరిన సీనియర్ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామన్నారు.నాల్గో పట్టణంగా అభివృద్ధి చెందుతున్న మహేశ్వరం నియోజకవర్గంలో అన్ని పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేలా ప్రపంచ స్థాయి అగ్రశేణి విద్యాసంస్థలను తెస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఫోర్త్ సిటీ సహా నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తున్నారని కిచ్చెన్న చెప్పారు. ఇల్లు, రేషన్ కార్డులను అర్హులకు అందేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని లక్ష్మారెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహాగౌడ్, జి.శ్రీను, కొమరయ్య సహా కొత్తగా పార్టీలో చేరిన చిట్టె మల్లేష్, వెంకటేష్, బాలరాజు, శ్రీను, రాఘవేందర్, గణేష్, మహేందర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ ను జయప్రదం చేయండి

లెనిన్ కృషినీ,రచనలనూ మననం చేసుకుందాం మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్
ప్రజా గొంతుక జనవరి 11 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి సభ గోడ ప్రతిని,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ మాట్లాడుతూ జనవరి 21 2024 నాటికి మార్క్సిస్ట్ మహోపాధ్యాయుల లో ఒకరైన కామ్రేడ్ లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు నిండుతున్నదని.ఈ సందర్భంగా సంవత్సర కాలం పాటు 2024 జనవరి 21 నుండి 2025 జనవరి 21 వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వంలో,తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఆయన కృషిని తెలియజేయాలనీ,రచనలను అధ్యయనం చేయాలని,సభలు,సమావేశాలు నిర్వహించాలనీ పిలుపునిచ్చిందని అన్నారు.ఈ సందర్భంగా జనవరి 21 2025 న హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను ఏర్పాటు చేయడం జరిగిందని.ఈ సభలో మాస్ లైన్ పార్టీ కేంద్ర,రాష్ట్ర నాయకత్వం ప్రసంగాలు ఉంటాయని అన్నారు.ఈ సభలో పార్టీ శ్రేణులు,విప్లవ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు యర్రగొర్ల రామారావు,నకిరకంటి నాగేశ్వరరావు,ప్రజా సంఘాల నాయకులు బజ్జూరి రాజేశ్వరరావు,వరికూటి కృష్ణ,పలగాని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో నైపుణ్యత సాధించాలి

/చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



క్రీడల్లో నైపుణ్యత సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం నేలపట్లలో ఎన్ఎస్ఐ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, స్నేహభావం ఏర్పడుతుందని అన్నారు, ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు,ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మల్లయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పాలమాకుల నరసింహ, నాయకులు పా లమకుల యాదయ్య, మండల నాయకులు పెద్దగోని రమేష్ గౌడ్, మాధగోని శేఖర్ గౌడ్, కోడెం రాములు, సప్పిడి సంజీవరెడ్డి, గంగాపురం నాగేష్, పాలమాకుల నర్సింగ్ ,గుండు దేవేందర్ , గుండు రాజు, పబ్బు శివ, పబ్బతి వెంకటేశం, చౌట లింగస్వామి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు,

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




కాలనీల్లో,ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిది.జిల్లాలో పోలీసులు చాలా ప్రదేశాల్లో ఇప్పటికే సీసీ కెమెరాలను ఇన్ స్టాల్ చేశారు.తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు,ఇళ్లు,పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.లివిలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో,కారులలో పెట్టడం లాంటివి చేయకూడదు.ద్విచక్రవాహనాలు,కార్లను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి.రోడ్లపై నిలుపరాదు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు.తమతోపాటే తీసుకెళ్లాలి.

# డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ డాక్టర్.రవీందర్ నాయక్ ను ఐ.ఎం.ఏ.హాల్లో కలిసి ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చిన ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):



ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు 17, 514 మంది ఉన్నారని వెంటనే ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అలాగే 78 క్యాడర్లకు క్యాడర్ ఫిక్స్ చేసి బేసిక్ వేతనాలు అమలు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డైరెక్టరేట్ ఆఫ్ హెల్త్ (డి.హెచ్)డాక్టర్.రవీందర్ నాయక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్స్,హెల్త్ ఇన్సూరెన్స్,ఈఎస్ఐ సౌకర్యం, 180 రోజుల వేతనంతో కూడిన మహిళా ఉద్యోగులకు సెలవులు మంజూరు చేయాలని,ఏడు నెలల పి.ఆర్.సీ.ఏరియర్స్ వెంటనే చెల్లించాలని,ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ సంవత్సరానికి 35 క్యాజువల్ న్యూస్ మంజూరు చేయాలని,ఉద్యోగులందరికీ 30% వెయిటేజ్ వర్తింపజేయాలని,తదితర సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల అంజి,వరంగల్ అర్బన్ హెల్త్ సెంటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ అడ్వైజర్ వైకుంఠం,మరియు ఎం.శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విలీన సభను జయప్రదం చేయాలని పోస్టర్స్ ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో జరిగే ఐ ఎఫ్ టి యు విలీన సభను జయప్రదం చేయాలని పోస్టర్స్ ఆవిష్కరణ భారతదేశంలో బలమైన విప్లవ కార్మిక ఉద్యమం నిర్మించాలని ఆ వైపుగా విస్తరణ కై విప్లవ కార్మిక సంఘాల ఐక్యం కావాల్సిన అవసరం ఉందని కోరుతూ భావించి ఈ నెల 18 న కొత్తగూడెం లో కొత్తగూడెం క్లబ్ లో జరుగు ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు కొత్తగూడెం రైటర్ బస్తీ లోని భారత కార్మిక సంఘాల సమాఖ్య కార్యాలయం నందు జిల్లా కమిటీ సమావేశం ఐ.ఎఫ్ టి.యు కార్యదర్శి కామ్రేడ్ రాసుద్దీన్ అధ్యక్షతన జరిగింది అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమమును ఉద్దేశించి ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే సీతారామయ్యలి మాట్లాడుతూ దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న తీవ్ర సవాళ్లు కార్మిక వర్గాన్ని తమ మౌలిక సమస్యలపై సమరశీల పోరాటాలని నీరు కారుస్తూ సంస్కరణ వాదం,ఆర్థికవాద%శీ% పోరాటాలకే పరిమితం చేసిందని అందుకు ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని అందులో భాగంగానే దేశంలోని ఐ ఎఫ్ టీ యు లు విలీనం అవుతున్నాయని బలమైన విప్లవ కార్మిక సంఘంగా నిర్మించబోతున్నామని వారన్నారు. దేశంలో ఫాసిజం ప్రమాదం పెరుగుతుంది ఆర్ఎస్ఎస్ మార్గ నిర్దేశంలో దళారి వర్గం కేంద్రమైన బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని మొత్తం 44 లేబర్ కోడ్ లను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ గా చేసి కార్మిక హక్కులను కాల కాలరాస్తుందని అందులో భాగంగానే యూనియన్ల రద్దు కై కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని వారు అన్నారు.ఒక గుర్తింపు సంఘమే యూనియన్ గా ఈ ప్రభుత్వాలు గుర్తించే విధంగా చట్టాలను తయారు చేస్తున్నారని వారన్నారు.

# పదవి ముఖ్యం కాదు ప్రజాసేవనే ముఖ్యం

నందిగామ చౌరస్తాలో సిమెంట్ బల్లాలను ఏర్పాటు చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో చౌరస్తా వద్ద నాలుగు వరుసలా రహదారి వేయడంతో అక్కడున్న బస్ స్టాప్ తీసివేయడం జరిగింది. ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని స్థానిక మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ బస్ స్టాప్ లో తాత్కాలికంగా సిమెంట్ బల్లాలను రహదారికి ఇరువైపులా వేయించారు. ఇందుకు బాటసారులు వివిధ గ్రామాలకు ప్రయాణం అయ్యే ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ మాట్లాడుతూ, గ్రామంలో బస్ స్టాప్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించి వెంటనే రహదారికి ఇరువైపులా సిమెంట్ బల్లలను ఏర్పాటు చేసిన మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి చిన్న కష్టాన్ని కూడా తనదిగా భావించి షాద్ నగర్ ప్రజల సంక్షేమాన్ని కోరుకునే వ్యక్తిగా ప్రజల మన్ననలు పొందిన ఏకైక వ్యక్తి అంజయ్య యాదవ్ అని తెలిపారు.ఇకముందు కూడా పదవి ముఖ్యం కాదు ప్రజాసేవనే ముఖ్యమని ప్రతినిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటారని ఈట గణేష్ పేర్కొన్నారు. ఇంతకు మునుపున్న బస్ స్టాప్ ఆవరణ నాలుగు వరుసల రహదారి విస్తరణతో తొలగించడం జరిగిందని, కొంత ఇబ్బంది కలిగిన రహదారి విస్తరణతో కొత్తూరు నుండి షాద్ నగర్ వరకు ఎంతో అభివృద్ధి జరిగిందని అందుకు సహకరించిన మాజీ మంత్రివర్యులు కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అమీర్అలీ ఫౌండేషన్ స్ఫూర్తి తో చిన్నారుల దాతృత్వం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్:నాగార్జున సాగర్ నియోజక వర్గం :జనవరి:11



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అమీర్అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హలియా లో నిరాశ్రయులైన వృద్ధులకు భోజనం, దుప్పటి పంపిణీ, కార్యక్రమం గురించి న్యూస్ పేపర్, సోషల్ మీడియా ద్వారా , తెలుసుకున్న చిన్నారులు తమ పాకెట్ మనీ తో వృద్ధులకు వికలాంగులకి దుప్పటి అందిచాలని అమీర్అలీ ఫౌండేషన్ సభ్యులు ఉపాధ్యాయులు ఏడుకొండలు కి చిరు సహాయం అందించేందుకు ముందుకురావడం అభినందనీయం ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఏడుకొండలు మాట్లాడుతూ ప్రతి తల్లి ,తండ్రి ,తమ పిల్లలకి చిన్నప్పటినుండి సాటి మనిషికి సాయం అందించేందుకు ప్రోత్సహిస్తూ విద్య విజ్ఞానం తో పాటు మానవత్వం నేర్పేందుకు ప్రయత్నించాలని అన్నారుఫౌండేషన్ సభ్యులు గౌస్ బాబ మాట్లాడుతూ చిన్న పిల్లలని దైవం తో పోలుస్తారునిస్సహాయులకు నిరాశ్రయులైన వృద్ధులకు చలికాలంలో మా తరుపున ఒక దుప్పటి అందించండిఅనిచిన్నారులు సైతం ముందుకు రావడం జరిగింది మానవత్వం తో మన చేతనైన సాయం మనం చేస్తూ ఉంటే పెద్దలని చూసి పిల్లలు అనుసరించి గొప్ప మనస్సుతో మానవత్వం చాటుతారని అన్నారు

# గిరిజనులు అన్ని విధాలా అభివృద్ధి చెందాలి

పూసుకుంట,కట్కూరు మారుమూల అడవి ప్రాంతాల పర్యటనలో మంత్రి తుమ్మల,ఎంపీ రఘురాం రెడ్డి,ఎమ్మెల్యే జారె

ప్రజా గొంతుక జనవరి 11 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి





దమ్మపేట మండలంలో పూసుకుంట కట్కూరు గ్రామాలలో రాష్ట్ర వ్యవసాయ,చేనేత,కో ఆపరేటివ్,మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మరియు అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ పర్యటించటం జరిగింది.ఈ పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.మారుమూల అడవి ప్రాంతంలలో నివసిస్తున్న ఆదివాసులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్య తీసుకున్న దాని మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడారు.అనంతరం4 కోట్ల 18 లక్షలతో మూడు హైలెవల్ బ్రిడ్జ్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది.పూసుకుంట,కట్కూరు గ్రామాలకు నూతన రహదారుల నిర్మాణానికి 7 కోట్ల 18 లక్షలతో పనులు ప్రారంభోత్సవం చేశారు.అలాగే 4 లక్షల 43 వేల విలువైన దుస్తులు,బూట్లు,పుస్తకాలు తదితర వస్తువులు, గ్రామస్తులకు విద్యార్థులకు పంపిణీ చేశారు.నీటివసతి గల రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కల పంపిణీ చేయడం జరిగింది.మారుమూల అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీలు అన్నివిధాల అభివృద్ధి చెందాలని తెలంగాణారాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకున్న సందర్భంలో గతనెలలో ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పూసుకుంట కట్కూరు గిరిజన గ్రామాలలో పర్యటించి అక్కడి వాతావరణ పరిస్థితులను గమనించి గిరిజనులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అధికారుల సూచనల ప్రకారం వ్యవసాయ రంగానికి మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ఐటీడీఏ పరిధిలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేతుల మీదుగా ఇటీవలే బోర్ వెల్స్ పనులను ప్రారంభించటం జరిగింది.శనివారం నాడు గ్రామంలో పర్యటించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.చేతుల మీదుగా మొదట కట్కూరు గ్రామంలో మూడు హై లెవెల్ బ్రిడ్జిలు,నూతన బీటి రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.పూసుకుంట గ్రామస్తులకు నీటివసతికి అనుగుణంగా ఆయిల్ ఫామ్ మొక్కలు పంపిణీ చేసి చేయడం అనంతరం గ్రామస్తులకు దుస్తులతో పాటు,విద్యార్థులకు అవసరం అయ్యే వస్తువుల పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్,ఎస్పీ రోహిత్ రాజ్,ఐటిడిఏ పిఓ బి రాహుల్ జిల్లా ఉన్నత అధికారులు మరియు డివిజన్ మండల అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సన్ షైన్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాగొంతుక ప్రతినిధి// కాల్వ శ్రీరాంపూర్



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గల సన్ షైన్ స్కూల్ లో సంక్రాంతి పండగను పురస్కరించుకుని ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెగడపల్లి మాజీ సర్పంచ్ ఆరెల్లి సుజాత -రమేష్ మరియు కరెస్పాండెంట్ సయ్యద్ నసీర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం కరెస్పాండెంట్ నసీర్ మాట్లాడుతూ సూర్య భగవానుడు రాశి మారడాన్ని సంక్రమణం అంటారు. కానీ ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి సూర్యుడు సంచరించేటప్పుడు పెద్ద పండుగను జరుపుకుంటారు. అదే సంక్రాంతి పండుగ అని అన్నారు. సంక్రాంతి పండుగ సమయానికి పొలాల నుంచి వచ్చే ధాన్యం ఇంటికి చేరుకుంటుంది. కాబట్టి రైతులంతా సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకుంటారు. రైతులు ప్రకృతిని పూజించడంతో పాటు పశువులను కూడా పూజిస్తుంటారు.నేటి ఆధునిక కాలంలో అంతరించిపోతున్న మన తెలుగు పండగలు, వాటికి సంబంధించిన సంప్రదాయాలు నేటి తరం పిల్లలకు కూడా తెలియపరచి మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. అందుకనే ఇంత గొప్ప విశిష్టత గల ఈ సంక్రాంతి పండగ గురించి పిల్లలకు తెలియపరచాలనే ఉద్దేశ్యంతో మా పాఠశాలలో సంక్రాంతి పండగ యొక్క విశిష్టతను, దానిని నిర్వహించుకునే విధానాన్ని విద్యార్థులకు వివరిస్తూ, వారిలో మన సంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పరచే క్రమంలో ఈ రోజు ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీ నిర్వహించినట్లు తెలిపారు. అందులో విజేతలు ప్రథమ బహుమతి మౌనిక 2000, ద్వితీయ బహుమతి స్వరూప 1500, తృతీయ బహుమతి రిషిత 1000 , నాలుగవ బహుమతి సుప్రజ 500 రూపాయలు మరియు 5 ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు గాలిపటాల పోటీలు నిర్వహించగా అందరూ ఉత్సాహంతో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థినీ విద్యార్థులంతా సంప్రదాయ వేషధారణలో విచ్చేసి కార్యక్రమాన్ని ఆనందమయం చేశారు. ఈ కార్యక్రమంలో నిహారిక, మమత ,చిత్ర ,జెస్సి ,నరేష్ ,శ్రీలక్షిత ,లతా సుప్రియ నిహారిక,లీల, సుష్మిత మరియు విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# నకిలీ పాస్ బుక్ తో అక్రమంగా భూమి కబ్జా

సూర్యాపేట నడిబొడ్డులో కోట్లాది రూపాయలకు వల విలేకరుల సమావేశంలో బాధితుడి గుండపనేని సుధాకర్ రావు ఆవేదన

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



అధికార పార్టీలో ఉంటే తాను ఏం చేసినా చెల్లుతుందన్ పాస్ బుక్ తో డాక్యుమెంట్ను సృష్టించి అక్రమంగా భూమిని కబ్జా చేసి కంచె వేసి ఆక్రమించుకోబోతుండగా నిజమైన యజమాని గుండపనేని సుధాకర్ రావు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్లో 50 గుంటల భూమిని తాను 1990లో కొనుగోలు చేసినట్లు తెలిపారు..ప్రస్తుతం అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ఎవరి భూమియిన తాను కబ్జా చేయవచ్చని దురాలోచనతో తమ భూమి పైకి వచ్చాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై తమ భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తి పై ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కు ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. సదరు భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు మా పేర ఉన్నాయని మేము మా కుమార్తె చదువు కోసం లోన్ కూడా తీసుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఆ భూమి తనదంటూ ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడం అన్యాయం దుర్మార్గం అన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రబీ సాగుకు వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు తూము ఓపెన్ చేసిన...ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు

**వ్యవసాయాన్ని పండుగ చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం...ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...ఎమ్మెల్యే నాగరాజురబీ సాగు ఆశాజనకంగా ఉంది...ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి(నవీన్):**






వరంగల్ జిల్లా,వర్ధన్నపేట మండల కేంద్రంలో రబీ సాగు కోసం యాసంగిలో వేసే పంటలకు నీరందించడం కోసం వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు తూము ఓపెన్ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ...రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఈ సంవత్సరం సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షాపాతం నమోదై వర్షాలు సమృద్ధిగా కురవడంతో రాష్ట్రంలోని జలాశయాలన్నీ నీటితో నిండుగా ఉండి నిండుకుండలా కళకళలాడుతున్నాయి,గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ పెరగడం,ఎస్సారెస్పీలో నీరు సమృద్ధిగా ఉండడంతో సాగునీటికి ఇబ్బంది లేకుండా పోయింది. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తు ఇవ్వడంతో కరెంట్ సమస్య లేకపోవడం,సన్నాలకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలకు 500/- బోనస్ ఇస్తుండడం, రెండు లక్షల రైతు రుణమాఫీ మరియు రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం ఎకరాకు 12000 /- కీ పెంచడం వంటి తదితర కారణాల రీత్యా రబీ సాగుపై రైతుల్లో ఆశలు చిగురించాయి.దాంతో రైతులు ఈ ఏడాది రబీ సాగుకు ఎప్పుడు లేనంతగా రైతులు సిద్ధమవుతున్నారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.పంట సాగు చేసుకునేందుకు రైతులు తమ పొలాలను ట్రాక్టర్లతో దున్నిస్తూ నాట్లు వేసేందుకు రైతులు ఈ రబీ సాగుకు ఉత్సాహంతో ముందుకొస్తున్నారని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు,రైతు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రైతు భరోసాతో తెలంగాణ రాష్ట్రంలో అన్నదాతలు యాసంగి సాగుకు ఏర్పాట్లు చేసుకుంటూ,పొలాలు దున్ని నాట్లు వేసేందుకు రైతులు రెడీ అవుతున్న తరుణంలో సాగుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా రబీ సాగుకు నీరు అందించడం కోసం ఈ రోజు వర్ధన్నపేట కోనారెడ్డి చెరువు తూమ్స్ ఓపెన్ చేయడం జరిగిందని ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,కిసాన్ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవంధర్ రావు, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట టౌన్ ప్రసిడెంట్ మైసా సురేష్,కౌన్సిలర్స్ సమ్మెట సుధీర్,తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ,మార్కెట్ డైరెక్టర్స్ కర్ర మాలతి రెడ్డి,బచ్చు గంగాధర్ రావు,యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రతి బాను, ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎండీ అఫ్సర్,ఎక్స్ మండల కో అపేషన్ నంబర్ ఎండీ అన్వర్,పోశాల వెంకన్న గౌడ్,బుద్ధ పెద్దన్న,పిన్నింటి అనిల్ రావు,శ్రీపాది సతీష్ ,పులి శ్రీనివాస్,చిటూరి రాజు,బెజ్జం పాపారావు,కొండేటి బాలకృష్ణ, బండి మహేందర్ గౌడ్,కర్ర శ్రీనివాస్ రెడ్డి,విలాసరాపు వెంకట్ ,నాంపెల్లి యాదగిరి ,తూళ్ళ రవి,ఎక్స్ ఎంపీటీసీ సరారాపు నిరంజన్ ,ఎండీ మంజూరు,ఎండీ షబ్బీర్,శివరాత్రి వెంకట్ నర్స్,మండలమహిళా నాయకురాలు పాక సుజాత,రజిత రెడ్డి,ఐత సుధాకర్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్కూల్ సెలవుల సమయంలో పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి .

ప్రమాదలను నిరరించండి. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖ్రూా
ప్రజా గొంతుక /మహబూబాబాద్/ జనవరి /11

పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖ్రూా% గారు సూచించారు.పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని అయన అన్నారు.పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని , ఈత నేర్పించాల్సిన అవసరమైతే తామే స్వయంగా వారికి తోడుగా వెళ్లలని అన్నారు.మైనర్ లను బైక్ నడపమని చెప్పొద్దు. పిల్లలకు బైక్ తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు వారికి ఇవ్వొద్దు. ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుచూపు మేరలోనే ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. ప్రత్యేక గదిలో ఒంటరిగా ఉండడం వల్ల అనర్థాలకు దారి తీస్తుంది.స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి.ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలి తల్లిదండ్రులు తమ పిల్లలని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలి



## ఘనంగా రిపోర్టర్ మాధవచారి జన్మదిన వేడుకలు

వారిని శాలువతో సత్కరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో

శంషాబాద్ మండల ఆంధ్రప్రభ రిపోర్టర్ మాధవచారి వారి జన్మదినం సందర్భంగా శాలువా కప్పి, కేక్ కట్ చేసి నార్సింగ్ మార్కెట్ డైరెక్టర్ ఆనిగొని శ్రీకాంత్ గౌడ్, జుర్కి రమేష్ పటేల్, రిపోర్టర్స్ గోపాల్, శ్రీకాంత్, యాదయ్య, శ్రీనివాస్,మహేందర్, శ్రీకాంత్ తదితరులు మాధవచారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను అధికారులకు, నాయకులకు తెలియజేసి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ఆంధ్రప్రభ రిపోర్టర్ మాధవచారివారికి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని భగవంతుని నుండి ఆశీర్వాదాలు కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ వేడుకలో ప్రతిభావంతులైన రిపోర్టర్లు,వివిధ ప్రముఖులు మాధవచారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## వడ్డే ఓబన్న జయంతి శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

వడ్డెర వృత్తిదారుల సంఘం మండల నాయకులు బోదాస్ నరేష్ ఈరోజు వడ్డెరుల ఆత్మగౌరవం మరియు స్వతంత్ర సమరయోధుడు అయినటువంటి వడ్డే ఓబన్న 218వ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ రవీంద్రభారతిలో అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తెలంగాణలో ఉన్న వడ్డెరలను గుర్తించి క్వారీలపై హక్కులు కల్పించాలి మరియు యంత్రాలపై సబ్సిడీ ఇవ్వాలని మరియు బీసీ కార్పొరేషన్ ద్వారా 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

## భోగి సంక్రాంతి ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతి అందజేసిన మున్సిపల్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని ట్రినిటీ స్కూలు ఆధ్వర్యంలోభోగి మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ట్రినిటీ స్కూలు ఆధ్వర్యంలో టీచర్స్ కి సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీని నిర్వహించడం జరిగినది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు పాల్గొన్నారు.వారు టీచర్స్ పోటీపడి వేసిన ముగ్గులను సెలెక్ట్ చేసి ఫస్ట్, సెకండ్, థార్డ్ ప్రైస్ ను వారి చేతుల మీదుగా గెలుపొందిన వారికి నగదు రూపంలో బహుమతి ఇవ్వబడినదని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, కామిశెట్టి శైలజ భాస్కర్, ఉజ్జిని మంజుల, స్కూల్ డైరెక్టర్ కెవిబి కృష్ణారావు పాల్గొన్నారు.



## కామారెడ్డి బీసీ సంఘం ఆధ్వర్యంలో ఒడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలు

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. 11/01/25.




. ఒడ్డే ఓబన్న 218.వ. జయంతి సందర్భంగాజాతీయ బిసి సంక్షేమ సంఘం కామారెడ్డి టౌన్ అధ్యక్షులు బోదాసు నర్సింలు ఆధ్వర్యంలో ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ ఓబన్న పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని, వారి అడుగుజాడల్లో బడుగు బలహీన వర్గాలు నడువలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాముని సుదర్శన్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, బీసీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విట్టల్, బీసీ సంఘం జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్, బీసీ సంఘం కామారెడ్డి నాయకులు నవీన్, పెంటయ్య, మహేందర్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## వాగ్దేవి లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

హుజూర్ నగర్ పట్టణంలోని వాగ్దేవి పాఠశాల లో సంక్రాంతి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో వచ్చి పతంగులను ఎగరవేయడం, భోగిమంటలు, పొంగళ్ళు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని ఆనందోత్సవాల నడుమ జరుపుకున్నారు. కార్యక్రమాల్లో కరస్పాండెంట్ జాల జ్యోతి బాబు, ప్రిన్సిపాల్ నిడిగొండ.గంగాధర్ ఉపాధ్యాయులు నాగ లక్ష్మి, మౌనిక, స్వతంత్ర, కళ్యాణి, ఉపేంద్ర, సునీత,గృహలక్ష్మి, రుక్షణ , పుష్ప, నసీమ, మనోజ్ఞ, తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో ఉత్తమ రక్తదాతల మరియు మోటివేటర్ అవార్డుల ప్రధాన కార్యక్రమం...

## కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. 11/01/25.

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో ఉత్తమ రక్తదాతల మరియు మోటివేటర్ అవార్డుల ప్రధాన కార్యక్రమం...కామారెడ్డి రక్తదాతల సంబంధాన్ని ఏర్పాటు చేసి 17 సంవత్సరాల నుండి పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామి వివేకానంద జయంతుల పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో ఉత్తమ రక్తదాతల మరియు మోటివేటర్ అవార్డుల ప్రధాన కార్యక్రమం ఆదివారం ఉదయం 09:30 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని కామారెడ్డి రక్తరాతన సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి,తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డిఐజి డాక్టర్ దుద్దెల శ్రీనివాస్,సిఎంఎస్ గ్రూప్ ఆఫ్ చైర్మన్,లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షులు చిలువేరి మారుతి లు విచ్చేసి రక్తదాతలను అభినందించడం జరుగుతుందని కావున పెద్ద సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు డాక్టర్ పి వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్, ఉపాధ్యక్షులు జమీల్,డాక్టర్ పుట్ల అనిల్,సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,వెంకటరమణలు పాల్గొనడం జరిగింది.కామారెడ్డి రక్తదాతల సంబంధాన్ని ఏర్పాటు చేసి 17 సంవత్సరాల నుండి పూర్తి చేసుకున్న సందర్భంగా స్వామి వివేకానంద జయంతుల పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో ఉత్తమ రక్తదాతల మరియు మోటివేటర్ అవార్డుల ప్రధాన కార్యక్రమం ఆదివారం ఉదయం 09:30 గంటల నుండి నిర్వహించడం జరుగుతుందని కామారెడ్డి రక్తరాతన సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి,తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా,జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డిఐజి డాక్టర్ దుద్దెల శ్రీనివాస్,సిఎంఎస్ గ్రూప్ ఆఫ్ చైర్మన్,లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షులు చిలువేరి మారుతి లు విచ్చేసి రక్తదాతలను అభినందించడం జరుగుతుందని కావున పెద్ద సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు డాక్టర్ పి వేదప్రకాష్,ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్, ఉపాధ్యక్షులు జమీల్,డాక్టర్ పుట్ల అనిల్,సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,వెంకటరమణలు పాల్గొనడం జరిగింది.






## అఖిల భారత వడ్డెర సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఓబన్న జయంతి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ గాలి పోచమ్మ బస్తీలో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా గాజులరామారం రవి నారాయణ రెడ్డి నగర్ గాలి పోచమ్మ బస్తీలో వడ్డే ఓబన్న చిత్రపటానికి నివాళులర్పించిన అఖిల భారత వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు అఖిల భారత వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ లు నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమల దేవి రాష్ట్ర అధ్యక్షురాలు కుంచపురము రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు సాతాల గోపాల్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఇడగొట్టి పార్వతి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బోదాసు శ్రీనివాస్ రాష్ట్ర కార్మిక ప్రధాన కార్యదర్శి రేగడి నాగేష్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన అధ్యక్షులు వడ్డే మురళి గ్రేటర్ హైదరాబాద్ యువజన అధ్యక్షులు ఈ నాగరాజు మిగతా కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సియం ని కలిసిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్:నాగార్జున సాగర్ నియోజక వర్గం :జనవరి:11

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం సాగర్ లో జరుగుతున్న ట్రైబల్ ఎంపవర్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన డిప్యూటీ సి.యం బట్టి విక్రమార్క్ కి కట్టెబోయిన అనిల్ కుమార్ ని పరిచయం చేసి గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి మరియు నియోజకవర్గం లో తాను చేపడుతున్న వివిధ సామాజిక కార్యక్రమాల గురించి వివరించిన సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిఈ సందర్భంగా ఇద్దరికీ ధన్యవాదములు తెలియజేసిన ఏకే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన లో కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని కృషి కాలనీ సాయి బాబా నగర్ నందు కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి పనులను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ మాజిద్ పాషా, రాజి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆనంద్, అంజి రెడ్డి, నర్స గౌడ్, సత్తి రెడ్డి, శాంతయ్య స్వామి, ప్రభాకర్, రామ్ రెడ్డి, మురళి, గోపాల్, సిద్ధి రాములు, 130 డివిజన్ అధ్యక్షులు ఎస్ శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్, ద్వారంపూడి నాగి రెడ్డి, నగేష్ రెడ్డి, గురువ రెడ్డి, కరణ్, రాజు చారి, యూసుఫ్, నాగేంద్ర, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు .




## గోదాదేవి రంగనాథ్ స్వామి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యేని ఆహ్వానించిన రామాలయ చైర్మన్

వలిగొండ జనవరి 11 ప్రజా గొంతుక ప్రతినిధి.



వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం జరిగే శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి వారి కల్యాణ మహోత్సవానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని రామాలయ చైర్మన్ కుంభం విద్యాసాగర్ రెడ్డి శనివారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ మారగోని విష్ణు గౌడ్ ఉన్నారు.

## బిఆర్ఎస్ జిల్లా కార్యాలయం పై కాంగ్రెస్ దాడిని ఖండిస్తున్నాం

ఎండి జహంగీర్, సిపిఎం జిల్లా కార్యదర్శి
భువనగిరి జనవరి 11 ప్రజా గొంతుక ప్రతినిధి.

భువనగిరి జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం పై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఖండిస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.రాజకీయాల్లో విమర్శ ప్రతి విమర్శ సహజం.ఏ విమర్శ అయినా తప్పును ఎత్తి చూపేలా ఉండాలి కానీ గాయపరిచేలా ఉండకూడదు.రాజ్యాంగ హక్కులను అందరు గౌరవించాలి. భౌతిక దాడులకు పూనుకోవడం సమంజసం కాదని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సహనం, సమన్వయం కోల్పోతే ప్రజలకు దూరం అవుతుందని అన్నారు. పోలీసులు నిస్పక్ష పాతంగా వ్యవహరించాలని జహంగీర్ కోరారు. వీరితోపాటు సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ.బట్టుపల్లి అనురాధ. మాటూరి బాలరాజు.కల్లూరి మల్లేశం, దాసరి పాండు ఉన్నారు




## పండగకి ఊరెళ్తున్నారా అయితే జాగ్రత్త పలు సూచనలు తెలియజేసినసిఐ రమణమూర్తి

నర్సంపేట ప్రజా గొంతుక న్యూస్




నర్సంపేట పట్టణ మరియు గ్రామ ప్రజలకు నర్సంపేట పోలీసు వారి సూచనమీ ఇంటి భద్రత గుర్తించి ఈ కింది. సూచనలు పాటించండి. ఊరుకు వెళ్లే ముందు పేపర్ పాల ప్యాకెట్ వాళ్ళని మీరు వచ్చేవరకు రావద్దని చెప్పండి. ఇంట్లో విలువైన వస్తువులు పెట్టకుండా లాకర్లలో పెట్టండి మీ సిసి కెమెరాలు పనిచేస్తున్నయో లేవో చెక్ చేసుకోండి. ఇంటి ఆవరణలో/హాల్లో లైట్ వెలిగేలా చూడండి. ఇంటి ముందు ప్రతిరోజూ ఆశుభ్రం చేయమనిపనివాళ్ళకు చెప్పండ.స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలియజేయండి అంటూ ప్రజలకు పలు జాగ్రత్తలు తెలియజేశారు

# కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

వలిగొండ జనవరి 11 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అక్కంపల్లి స్టేజి వద్ద శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.వలిగొండ మండల పరిధిలోని అక్కంపల్లి గ్రామానికి చెందిన నారి మల్లయ్య టీవీఎస్ ఎక్సెల్ బైక్ పై భువనగిరి - చిట్యాల రహదారిపై అక్కంపల్లి స్టేజి వద్దకు చేరుకోగానే భువనగిరి నుండి చిట్యాల వైపు వెళ్తున్న కారు అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి టీవీఎస్ ఎక్సెల్ బైక్ ను వెనుక వైపు నుండి ఢీ కొట్టడంతో మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. కుమారుడు నారి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని వలిగొండ ఎస్సై యుగేందర్ గౌడ్ తెలిపారు.

# పిసిసి మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఊట్కూరి దివ్య నియామకం

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 11) సూర్యాపేట:



పిసిసి మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఊట్కూరి దివ్య నియామకం అయ్యారు. హైదరాబాదులోని గాంధీభవన్ లో జరిగిన సమావేశంలో పిసిసి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు చేతుల మీదుగా తీసుకున్న అనంతరం బంజారాహిల్స్ లోనీ మాజీ మంత్రి వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకొని ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని హామీ ఇచ్చారు. తన నియామకానికి కృషి చేసిన మాజీ మంత్రి , సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,పీసీసీ సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ,రాష్ట్ర వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు,డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# బి.ఆర్.ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ గా ద్యారపోగు నాగరాజు

ప్రజా గొంతుక గోపాల్ పెట్



మండల కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం లో మండల స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు గోపాల్ పెట్ మండల బి.ఆర్.ఎస్ పార్ టీనూతన సోషల్ మీడియా ఇంచార్జ్ గా ద్యారపోగు నాగరాజు ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను అంకిత భావంతో నిర్వహిస్తానని కార్యకర్తలను కమిటీలను కలుపుకొని పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి సంధ్య, తిరుపతి యాదవ్, వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సునీల్, మందరాము, అబ్దుల్ అలీమ్, వైస్ ఎం.పి.పి శేఖర్, వడ్డెమన్ రవి, రాజేష్, గిరి, శివ, క్రాంతి, గౌతంరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు

# వేదాంత భజన మందిరంలో చల్లా లక్ష్మీకాంత్ దంపతుల ఆధ్వర్యంలో

ఘనంగా కుడారై మహోత్సం ప్రజా గొంతుక న్యూస్, (జనవరి11) సూర్యాపేట








పట్టణంలోని బొడ్రాయి బజార్ నందు గల వేదాంత భజన మందిరం నందు ప్రముఖ వ్యాపారవేత్త చల్లా లక్ష్మీకాంత్ దంపతుల ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి గోదాదేవిలకు నైవేద్యంగా వెన్నను సమర్పించే కుడారై మహోత్సవం కన్నులపండువగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా లక్ష్మికాంత్ శృతి దంపతులు ఆలయంలో జరిగిన పూజలో పాల్గొని 108 కుడారై పాయసములను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వేదాంత భజన మందిరం నందు చల్లా లక్ష్మికాంత్ ఆధ్వర్యంలో భక్తులకు కుడారై పాయసం అందిస్తున్నారని, వారికి భగవంతుని ఆశీర్వాదం కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి నకరకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, వాసవి క్లబ్ జెడ్ సి చల్లా లక్ష్మయ్య, శీలా శంకర్, చిత్తలూరి శ్రీధర్, చల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని కేఎల్ఆర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫుట్బాల్ టోర్నమెంట్

ప్రజా గొంతుక పెబ్బేరు





పెబ్బేరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు తెలియజేయడ ఏమనగా కె.ఎల్.ఆర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడలు ప్రత్యేకతను అభిమానాన్ని పొందుతున్న విషయం జనవరి 12 ఆదివారం రోజున స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని( జాతీయ యువజన దినోత్సవము ) కె ఎల్ ఆర్ స్పోర్ట్స్ క్రీడాకారులు5 జట్లుగా విడిపోయి ఫుట్బాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది అదేవిధంగా సాయంకాలం పెబ్బేరు గద్వాల జట్ల మధ్య స్నేహపూర్వకమైన టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది, కావున పెబ్బేరు పట్టణ ప్రజలకు క్రీడాఅబిమానులు యువకులు పాల్గొని టోర్నమెంట్ ను వీక్షించగలరని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# రహదారికి ఇరువైపులా చెట్లు తొలగింపు

ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట జనవరి 10

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో మాందారిపేటలోని కస్తూర్బా పాఠశాల నుండి పరకాల నుండి గుడెప్పడ్ నేషనల్ రహదారికి ఇరువైపులా మూలమలుపుల వద్ద అధికంగా పెరిగిన చెట్లను ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి జెసిబి సహాయంతో చెట్లను, చెట్ల పొదలను తొలగించినట్లు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చలికాలంలో మంచు ప్రభావం ఎక్కువ అవుతున్నందున వాహనదారులు డ్రైవింగ్ చేస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలన్నారు ద్విచక్ర వాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై పరమేశ్వర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్ఐ భాగ్యశ్రీ,కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సాయం

సంతోషం వ్యక్తం చేసిన కొంగగూడ క్రీడాకారులు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో







గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో, ఫరూఖ్ నగర్ మండలం కొంగగూడ తండా గ్రామంలోని క్రీడాకారులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కోసం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సాయం అందించారు. ప్రతీ సంవత్సరం సంక్రాంతి పర్వదినానికి ముందు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం పట్ల ఆయన క్రీడాకారులను అభినందించారు. అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, క్రీడల పోటీలు క్రీడాకారుల్లో పోటీ తత్వాన్ని పెంచడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం అందిస్తాయని వివరించారు. ఈ ఆర్థిక సహాయం కొంగగూడ బీఆర్ఎస్ నాయకుడు రవి నాయక్ ద్వారా క్రీడాకారులకు అందజేయబడింది.క్రీడల నిర్వహణకు ఆర్థిక సాయం అందించిన సందర్భంగా గ్రామ క్రీడాకారులు సంతోషం వ్యక్తం చేస్తూ, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన చందుపట్ల కీర్తిరెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జనవరి 10

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని కొప్పుల గ్రామంలో భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులు వంగాల భాస్కర్ రెడ్డి వాళ్ల సోదరుడు వంగాల ఉపేందర్రెడ్డి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకొని వారి ఇంటి వద్దకు వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి వారి వెంట జిల్లా ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలి మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ నాయకులు మామిడి విజయ్ చంద్రమౌళి ఉప్పు రాజు ఎర్ర రాకేష్ రెడ్డి పైడి శంకర్ తదితరులు ఉన్నారు.





# ఓ యువతా...మీదే భవిత

వి. జానకి రాములు గౌడ్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

స్వామి ఓ వివేకానంద స్వామిమా ప్రియమైన ఓ నరేంద్రుడా..మా యువతకు మీరే ఆదర్శం..మా బలం, మా ధైర్యం మీరే...భారతదేశపు జ్ఞాన సంపద మీరేయువత సంకల్పానికి స్పూర్తి మీరే..మా మనసుకు నచ్చిన విశ్వ గురువు మీరే..భారత సంస్కృతికి వెలుగు మీరేఆత్మ విశ్వాసానికి మార్గదర్శి మీరేయువత ఆరాధ్య దైవం మీరేజ్ఞాన జ్యోతిని వెలిగించే నేస్తం మీరేదేశం గర్వించే మహనీయుడు మీరేఛీకాగో సభలో ప్రతిధ్వనించిన మాటలతో ప్రకంపనాలు సృష్టించిన మా నరేంద్రుడు మీరేయువతరం హృదయాల్లో దేవుడు మీరేభారత భూమికి ఆణిముత్యం మీరేవందనం ఓ వివేకానందుడామీ పాదాలకు వందనం...



# హాఫీజ్ పెట్ లో జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 11 (ప్రజాగొంతుక):

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని హాఫీజ్ పేట్ రైల్వే స్టేషను సమీపంలో ఈ నెల 5 వ తేదీన జరిగిన మర్డర్ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఏసిపి నర్సింహారావు వెల్లడించారు. కేశవ్ బంగార్ (39) మహారాష్ట్రలో చెరుకు ఫ్యాక్టరీ లో లేబర్ గా పనిచేస్తున్నాడు. అయితే కేశవ్ తాను చేస్తున్న పని నచ్చకపోవడంతో 15 రోజుల కిందట నగరానికి వచ్చి హాఫీజ్ పేట్ రైల్వే స్టేషన్ లో ఉంటూ లేబర్ పని చేసుకుంటున్నాడు. ఈ నెల 3 వ తేదీన ఒక లేబర్ అడ్డా వద్ద కర్ణాటకకు చెందిన సుమిత్, మద్దానికర్, నౌడ్గి లతో పరిచయం ఏర్పడింది. ఆరోజు వారికి ఎక్కడ పనిదొరక లేదు. కానీ ఆ వారంతా మద్యం తాగాలనుకున్నారు. అయితే ఎవరి దగ్గర డబ్బులు లేకపోవడంతో కేశవ్ ఫోన్ ను కుదవ పెట్టీ ఆరోజు వారంతా మద్యం తాగారు. యదావిధిగా తెల్లారి కూడా పనులకు వెళ్లి తిరిగి రైల్వే స్టేషను వద్ద అందరూ కలుసుకున్నారు. ఈ క్రమంలో నా ఫోన్ తిరిగి ఇప్పించాలని కేశవ్ ఇద్దరు సుమిత్, మద్దానికర్ లను కొట్టాడు. దీంతో వారు నౌడిగి ను పిలిచారు. దీంతో ముగ్గురిని కొట్టాడు . దీంతో ఎలాగైనా కేశవ్ ను అంతమొందించాలనుకున్నారు. దీంతో పెద్ద ఇటుక రాయితో కేశవ్ ను తలపై కొట్టారు. దీంతో కేశవ్ అక్కడిక్కడే మృతి చెందినట్లు ఏసిపి పేర్కొన్నారు.

# హెల్త్ డైరెక్టర్ ను కలిసిన ఎన్. హెచ్. ఎం. ఉద్యోగులు

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి ప్రసాద్:

హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ ను ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్గ అవుట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులు 17, 514 మంది ఉన్నారని వెంటనే ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు.ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ హెల్త్ కార్డ్స్ ,హెల్త్ ఇన్సూరెన్స్, ఈఎస్ఐ సౌకర్యం, 180 రోజుల వేతనంతో కూడిన మహిళా ఉద్యోగులకు సెలవు లు మంజూరు చేయాలని ఏడు నెలల పి.ఆర్.సీ. ఏరియర్స్ వెంటనే చెల్లించాలని అన్నారు. ఉద్యోగులందరికీ 30 శాతం వెయిటేజ్ వర్తింపజేయాలని తదితర సమస్యలను పరిష్కరించాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల అంజి, వరంగల్ అర్బన్ హెల్త్ సెంటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ అడ్వైజర్ వైకుంఠం, మరియు ఎం. శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర గొప్పది మంత్రి జూపల్లి కృష్ణారావు

కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు అండగా ఉంటుంది.- టి ఎస్ ఎస్ చైర్మన్ : వెన్నెల గద్దర్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



తెలంగాణ రాష్ట్రంలో గోస పడుతున్న నిరుద్యోగ కళాకారులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ఇప్పుడున్న సాంస్కృత సారధి పరిది విస్తృతం చేసి అందరికీ న్యాయం జరిగేల చూస్తానని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రవీంద్ర భారతి వేదికగా విధ్వంస జీవన విధానం - సాంస్కృతిక చైతన్యం అనే సదస్సును పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడి గోసపడ్డ నిరుద్యోగ కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి తగిన న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. త్వరలో ఒక కమిటీని వేసి ఆ కమిటీ ద్వారా సూచనలు తీసుకొని ఉద్యోగాలు వచ్చేలా చేస్తానని ఆయన అన్నారు.కళాకారుల ఉపాధి కోసం ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని ఆయన హామీ ఇచ్చారు. ప్రపంచ చరిత్రలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ఎంతో ఖ్యాతి ఉందని తెలంగాణ ఉద్యమం గొప్ప త్యాగదనుల ఉద్యమం అని ఆ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కవులు కళాకారులను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వాలదని కావున త్వరలో కళాకారుల గురించి ప్రభుత్వంతో చర్చించి సానుకూల స్పందన వచ్చేలా చేస్తానని తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ అన్నారు.ఓయూ జేఏసీ నేత కవి గాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ... నిరుద్యోగ కళాకారులు ఉద్యోగాలు కావాలని కోరటం ప్రజాస్వామిక హక్కుని నిరుద్యోగ కళాకారుల సంఘం తరఫున 720 మంది లిస్టును ప్రభుత్వానికి పంపించడం జరిగిందని వారికి ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలని మంత్రిని కోరారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు.కవి రచయిత ఉద్యమ నేత నేర్నాల కిషోర్ మాట్లాడుతూ...గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా నిరుద్యోగులకు అన్యాయం చని ఇగో అగో అని ఆశ చూపిస్తూ వారి జీవితాలతో ఆడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు.టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి పాటనై ఆటనై జీవిస్తున్నానని కాంగ్రెస్ పార్టీకి తప్ప ఏ పార్టీకి పాట పాడలేదని కళాకారుల జీవనస్థితిగతుల గురించి మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేతలు అనుమోజు వెంకటేష్, నకరికంటి కిరణ్,వివిధ ప్రజా సంఘాల నేతలు కవులు రచయితలు గజవెల్లి ప్రతాప్, పందిరి సైదులు, నకరికంటి చిరంజీవి, కొంద్ర కుమార్, పేరాల యాదగిరి, గ్యార యాకయ్య, సందమల్ల నరేష్, మట్టెడ కవిత, వరంగల్ రవి, పుష్ప, నర్మదా, శారద, శ్రీనివాస్ యాదవ్, పెన్నింటి దాసు, బాలు, సలీం,పుష్పలత, హైమద్, చిట్టిబాబు, సంపత్, పాట మహేష్,రాజశ్రీ, మెదక్ సత్తన్న,గోనెల సమ్మయ్య,ఎర్రవల్లి శ్రీనివాస్, ప్రసాద్, ఖమ్మం ఫక్రుద్దీన్, వెంకటేశ్వరరావు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు

కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్ ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవదేవాలయ ఆవరణలో ఆకట్టుకున్న మహిళల ముగ్గుల పోటీలుమన సంస్కృతి సాంప్రదాయాలకు ముగ్గులు ప్రతీక అని, సంక్రాంతి పండుగకు ముగ్గులకు ప్రత్యేకమైన విశిష్టత ఉంటుందని షాద్ నగర్ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకీ సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ, "శ్రీరామ జయరామ, జయ జయ రామ" నినాదాలతో, ఆట పాటలతో, భజనలతో భక్తులు ఊరేగించారు.ఈ సందర్భంగా, ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ఆలయంలో మహిళల కోసం ముగ్గుల పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలో పట్టణానికి చెందిన సుప్ప శిరీష ప్రథమ బహుమతి గెలిచారు, నక్కల మంగ రెండో, జ్యోతి మూడో బహుమతి గెలుపొందారు.ఈ పోటీలో పాల్గొన్న మిగతా పదిమందికి కన్సోలేషన్ బహుమతులు కౌన్సిలర్ లతాశ్రీ శ్రీశైలం గౌడ్ అందజేశారు. ఆమె మాట్లాడుతూ, ఈ పోటీల ద్వారా మహిళల్లో సృజనాత్మకత శక్తి బయటకు వస్తుందని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనేక ప్రముఖులు, స్థానిక ప్రజలతో పాటు భజన భక్త బృందం, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:






వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 104ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనిమిది వాసవి క్లబ్బుల సహకారంతో శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తాలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు, వంటల పోటీలు పతంగుల పోటీలు నిర్వహించారు. గంగిరెద్దుల ఆటలు హరిదాసు కీర్తనలతో విద్యానగర్ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా 44 వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కి రేణి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై అన్ని పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి క్లబ్స్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం కోసం ముగ్గుల పోటీలు వంటల పోటీలు పతంగుల పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. భావితరాలకు మన పండుగల విశేషాలను తెలియజేయుటకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. వాసవి క్లబ్ రీజియన్ సెక్రటరీ యామ సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సి0గిరి కొండ రవీందర్, ఐఇసి సభ్యులు బండారు సత్యనారాయణ తోట శ్యాంప్రసాద్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ కోశాధికారి వెంపటి శబరినాథ్ ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్ రాచకొండ శ్రీనివాస్, మిర్యాల వెంకటేశ్వర్లు, గుండా శ్రీదేవి, గుడు గుంట్ల విద్యాసాగర్, ఆర్సీలు మిరియాల సుధాకర్, గుమ్మడవెల్లి శ్యామ్, డిస్టిక్ ఇన్చార్జిలు కలకోట లక్ష్మయ్య, వంగవీటి రమేష్, గుండా శ్రీధర్, మిట్టపల్లి రమేష్, గుండా సుధా మాధురి, బిక్కుమల్ల లక్ష్మి, మీలా వీరమని, జేసీలు చల్లా లక్ష్మయ్య, తల్లాడ శ్రీనివాస్, మాడుగుల మణికంఠ, గుమ్మడవెల్లి శ్రీకాంత్, 8 క్లబ్బుల ప్రెసిడెంట్లు మంచాల శ్రీనివాస్ తప్పి అనిల్ కుమార్ ఉప్పల రవి వెంపటి రవితేజ మిట్టపల్లి శ్రీదేవి, దాచేపల్లి సంధ్య, బొల్లం హైమావతి, చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు పుట్టినిల్లు పల్లెటూళ్ళు

షాద్ నగర్ బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్ తొమ్మిది రేకుల ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన యువ నేత రవి

ప్రజా గొంతుక / తెలంగాణ బ్యూరో. (రాజమోని.రవీందర్ గౌడ్)





షాద్ నగర్ బీఆర్ఎస్ యువనేత, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ అన్నారు, "క్రీడలకు పుట్టినిల్లు పల్లెటూర్లు" అని. ఆయన ప్రకారం, ఏ క్రీడ ప్రారంభం అయినా అది పల్లెటూర్లలోనే మొదలవుతుందని తెలిపారు.కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ లంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా, మ్యాచ్‌కు ముందు రవీందర్ యాదవ్ బ్యాటింగ్ చేస్తూ క్రీడాకారులను ఉత్తేజపరిచారు.మరియు మాట్లాడుతు, "పల్లెటూర్లలో యువత సంక్రాంతి సందర్భంగా చేసే కోలాహలం గురించి చెప్పడం వర్ణతీతం" అని అన్నారు. పల్లెటూర్లలో స్నేహపూర్వకంగా క్రీడలు ఆడుతూ, గత స్మృతులను నెమరు వేసుకుంటూ పండగ వాతావరణాన్ని సృష్టించడం, అలాగే స్నేహభావాన్ని పెంపొందించి దేహదారుఢ్యానికి ఉపయోగపడేలా టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని అభిప్రాయపడ్డారు.యువతకు తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు.

ఈ సందర్భంగా, సంక్రాంతి శుభాకాంక్షలు అందరికీ తెలిపారు.ఈ కార్యక్రమంలో, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, మాజీ సర్పంచులు సావిత్రి, బాలరాజు, నవీన్ కుమార్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, నాయకులు భూపాల్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, జమాల్ ఖాన్, సాజిద్, జగన్మోహన్, గణేష్ గౌడ్, వెంకటేష్ మరియు ఆర్గనైజింగ్ టీం సభ్యులు పాల్గొన్నారు.

# ఆటల్లో గెలుపోటములు సహజం, ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి..

గ్రామీణ యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి.. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో






కొందుర్గ్ మండలం కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ %ు% వాలీబాల్ అసోసియేషన్ మహా బూబ్ నగర్ వారి ఆధ్వర్యంలో 18వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా, మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ యువతకు సత్సంబంధాలు మెరుగుపర్చలనే ఉద్దేశ్యంతో కొందుర్గ్ మండలంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో క్రీడాకారులు మెరుగైన ప్రతిభ కనబరచి, జిల్లా మరియు జాతీయ స్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు."గ్రామీణ యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి. ఏఆటలోనైనా గెలుపు, ఓటమి అనేది సహజం కాని చివరి వరకు పోరాడాలి. ప్రతి ఒక్కరిలో టీమ్ స్పిరిట్ ఉండాలి, అప్పుడు విజయం మన చేతికి చేరుకుంటుంది" అని ఆయన అన్నారు.మహిళలు, యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా, నైపుణ్య అభివృద్ధి చేసుకొని చదువు మరియు క్రీడలపై దృష్టి సారించాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ రెడ్డి, రాజేష్ పటేల్, యాదయ్య, దామోదర రెడ్డి, రామ కృష్ణ, రాములు గౌడ్, కె. కె. కృష్ణ, అక్రమ్, ముబారక్ అలీ ఖాన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా, కల్వకుర్తి నియోజకవర్గం



తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన కుమ్మరి చిన్న మల్లయ్య రాత్రి మృతి చెందడంతో, బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ %ు% తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సాయం అందించారు.ఇట్టి విషయాన్ని, చంద్రధన గ్రామంలోని స్థానిక బిఆర్ఎస్ నాయకులు మరియు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి, 3000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఉప్పల వెంకటేష్, ఈ సందర్భంగా, "ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని, తమకు ఎలాంటి అవసరం ఉంటే కూడా ఆయన అందరికీ సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాను" అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్, బి ఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మొక్తాల జంగయ్య గౌడ్, మాజీ సర్పంచులు బేగరి రాములు, గంజి శ్రీనివాసులు, కటికేల శేఖర్ యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, వనం నరసింహ, కళ్యాణ్ కార్ శంకర్, సొల్లు పోచయ్య, కుమ్మరి వెంకటయ్య, కుమ్మరి దశరథం మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

ప్రజాగొంతుక,చౌడాపూర్:



మండల పరిధిలో ని మంది పాల్ గ్రామంలో శనివారం రోజున వడ్డే ఓబన్న జయంతి వేడుకలను మండల వడ్డెర సంఘం నాయకులు ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌడపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించారు.ఓబన్న సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో రేనాటి పాలేగాళ్లకు మరియు కుంఫనీ(కంపెనీ)కి తవర్జీ(అధికారాన్ని కుంఫనీకి ఇచ్చినందుకు పాలెగాళ్లకు ఇచ్చే భత్యం) విషయంలో ప్రారంభమైన ఘర్షణలు,క్రమేపీ సాయుధ పోరాటం చేసారు అని అన్నారు.ఆ పోరాటాల్లో ముఖ్యమైనది నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు.ఈ భీకర పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను చరిత్రలో తక్కువ చేయడం అత్యంత దురదృష్టకరం. భయం ఎరుగని వడ్డెర్లు,బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని,సమర్ధవంతంగా నడిపించి,దట్టమైన నల్లమల అడవుల్లో సైతం,కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో వడ్డే ఓబన్న ముఖ్య పాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్న అని అన్నారు.నరసింహా రెడ్డికి ముఖ్య అనుచరుడిగా,తన నాయకుడిని మరియు అతని కుటుంబాన్ని కూడా కాపాడటంలో, ముఖ్య పాత్ర పోషించిన వ్యక్తి వడ్డే ఓబన్న అని అన్నారు.వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో మందిపాల్ గ్రామ పెద్దలు పోకటం శివ శంకర్,వడ్డే బాల్రాజ్,బుచ్చయ్య,కాజా తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాల త్రివేణి

ప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం







ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల అధ్యాపకులు భోగి పళ్ళను పోసి ఆశీర్వదించారు.బాలికలు చక్కని రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బిళ్ళను పెట్టి పాటలు పాడారు మరియు బాలురు పతుంగులు ఎగురవేసి ఆహ్లాదం తో కేరింతలు వేశారు. విద్యార్థులు రకరకాల వేషధారణలను ధరించి పండగ సంబరాల్లో పాల్గొన్నారు పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేశారు పాలు పొంగిచ్చి పొంగళ్లను చేశారు హరిదాసులు కోడి పందాలు మొదలైన అంశాలను ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులకు పంటలన్నీ చేతికొచ్చి చక్కని ఆనందంగా వేడుకలు చేసుకోవడమే సంక్రాంతి అని సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం ఉత్తరాయణంలోనే జరుగుతుందని ఇది ఎంతో పవిత్రమైన కాలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ ఆదిమహావిష్ణు బ్రహ్మోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల





యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరంలో శ్రీ ఆదిమహా విష్ణు తొమ్మిదవ వార్షిక బ్రహ్మోత్సవాలు దేవాలయ రాజగోపుర శిఖర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు మరియు శ్రీ మహాలక్ష్మి సమేత శ్రీ ఆదిమహావిష్ణు స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించి చివరి రోజు శనివారం రోజున ఉదయం 8 గంటల నుండి స్వామివారి మహా సదస్సు చక్రస్నానము ఆశీస్సులు మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగినది. ఈ యొక్క బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమాలకు సహకరించన దాతలు అందరికీ కూడా పేరుపేరునా దేవాలయం కమిటీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని భారీ ఏర్పాట్లు నిర్వహించడం జరిగిందని.ఈ ఉత్సవాలకు సహకరించిన పోలీస్ అధికారులకు సిబ్బందికి దేవాలయం వారు కృతజ్ఞతలు తెలియజేశారు ఉత్సవాలకు దేవాలయ మరియు ఉత్సవ కమిటీ వారు ఉత్సవాలు విజయవంతం చేశారని వారందరిని దేవాలయ చైర్మన్ వరకాంతం జంగా రెడ్డి అభినందించారు. వారందరినీ కండువాలతో సత్కరించారు. ఇంత పెద్ద మొత్తంలో విజయవంతం కావడం దీనిలో మీడియా సహకారం కూడా ఉన్నదని తెలియజేశారు.9 సంవత్సరాల నుండి శ్రమిస్తున్నామని ఇంకా దేవాలయం అభివృద్ధి కొరకు దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ఇంకా భారీ ఎత్తున దేవాలయ అభివృద్ధి చేస్తామని అయన తెలియజేశారు. తెలంగాణలోనే ఏకైక విష్ణు దేవాలయం ఉండడం తెలంగాణ ప్రజల అదృష్టమని ఆయన అన్నారు. దశావతారాలతో కూడినటువంటి విష్ణు ఆలయం ఎక్కడ లేదని అయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయ స్థానాచార్యులు భాస్కరాయి ని శ్రీనివాస శర్మ బూడిద యుగంధర్ రెడ్డి పినింటి పద్మారెడ్డి బూడిద దేవేందర్ రెడ్డి జక్కిడి శివారెడ్డి బూడిద మోహన్ రెడ్డి మునుకుంట్ల వెంకటేశం దేవాలయ ప్రధాన కార్యదర్శి గట్టు సుధాకర్ ఉపాధ్యక్షులు బొమ్మ బిక్షం కోశాధికారి కోయిగూర బాబు ఉత్సవ కమిటీ అధ్యక్షులు పన్నాల రాజు రెడ్డి పున యాదగిరి కానుగు యాదయ్య కొయిగూర బిక్షం ప్రధాన కార్యదర్శి రావుల శ్రీశైలం కార్యదర్శి సిలువేరు లింగస్వామి చిమ్మకండ్ల శీను కోశాధికారి గుడ్డేటి నరసింహ ప్రచార కార్యదర్శి బిట్టు రాము సంస్కృతి కార్యదర్శి బొమ్మ తిరుమల్ ఆహ్వాన మరియు గౌర సలహాదారులు అత్తాపురం వెంకటరెడ్డి సురుగు శ్రీనివాస్ గౌడ్ వరాకాల మహేందర్ గౌడ్ జంగం శ్రీనివాసరెడ్డి సురుకంటి మోహన్ రెడ్డి వరకాంతమ్ రంగారెడ్డి రాసాల జంగయ్య బొమ్మ మైసయ్య బొమ్మ సాలయ్య కమిటీ సభ్యులు పడమటి శివారెడ్డి మాచర్ల రవి వల్లాముల నరేష్ బొమ్మ రాములు బొమ్మ మహేష్ పెంబళ్ల యాదయ్య సిలువేరు సత్తయ్య ఎస్కే హాజరత్ వర్కాల దానయ్య చింతకింది మల్లయ్య జమ్మల రాములు పులిగిల్ల రాము పెనింటి మహిపాల్ రెడ్డి కుంటి గణేష్ వడ్డేపల్లి స్వామి వడ్డేపల్లి పరమేష్ కోయిగూర రాజేష్ జూపల్లి గణేష్ బొడిగ మల్లేష్ కొండ జంగయ్య దాకోజి రమేష్ చీమర్ల లింగస్వామి దేవరపల్లి వెంకటేష్ పినింటి నవీన్ రెడ్డి జె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పతంగులు ఎగరేసేటప్పుడు పిల్లలు జాగ్రత్తగా ఉండాలి హాజీపల్లి గ్రామ మాజీ డిప్యూటి సర్పంచ్ సింగారం సుదర్శన్

హాజీపల్లి గ్రామంలో ఘనంగా కైట్ ఫెస్టివల్ రూ.25 వేల స్వంత ఖర్చుతో పతంగులు, మాంజా పంపిణీ చేసిన సింగారం సుదర్శన్

ప్రజా గొంతుక / తెలంగాణ బ్యూరో (రాజమోని. రవీందర్ గౌడ్)




ఫరూఖ్ నగర్ మండలంలోని హాజీపల్లి గ్రామంలో గ్రామ మాజీ డిప్యూటి సర్పంచ్ సింగారం సుదర్శన్ సంక్రాంతి పండుగ సందర్భంగా ఘనంగా కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా తన స్వగృహం వద్ద 300 మంది పిల్లలకు రూ.25 వేల స్వంత ఖర్చుతో పతంగులు, మాంజా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ:పండుగ సందర్భంగా పతంగులు ఎగరేటప్పుడు పిల్లలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విద్యుత్ వైర్ల సమీపంలో పతంగులు ఎగరేయడం ప్రమాదకరమని గుర్తు చేశారు.ఇంటి పై కప్పులపై నుండి పతంగులు ఎగరవేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సింగారం నరేందర్, సింగారం ప్రభాకర్, రామాచారి, సదుల పెంటయ్య, షేరీభాయ్ సందీప్, సింగారం నవీన్, కోల్ బాయ్ రాజు, సదుల రామప్ప, సింగారం రాజు, ఎన్. వెంకటేష్, కె. విష్ణు, సదుల బిక్షపతి, గోవర్ధన్, వి. రమేష్, గగన్, మోతి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.సుదర్శన్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి, పండుగను సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు.

## సంక్రాంతి పండుగ వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..
## చందానగర్ పోలీసుల ప్రచారం

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 11 (ప్రజాగొంతుక):



సంక్రాంతి పండుగ వేళ ప్రజలు తమ సొంత ఊర్లకు వెళ్తున్న సందర్భంగా దొంగల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చందానగర్ పోలీసులు ప్రజలకు సూచించారు. సైబరాబాద్ కమిషనరేట్, మాదాపూర్ జోన్, చందానగర్ పోలీసులు ప్రజలు అప్రమత్తంగా, అవగాహనతో ఉండాలని తెలియజేసేందుకు గుడ్ సిటిజన్ అవార్డు గ్రహీత దొంతి సత్యనారాయణ గౌడ్, ఆయన కుమారుడు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొంతి కార్తీక్ గౌడ్ల ఆధ్వర్యంలో ఆటో ద్వారా ప్రచారం నిర్వహించారు. ఆటోకు జాగ్రత్తలు కలిగిన ఫ్లెక్సిలను, సౌండ్ బాక్సులను వారు తమ సొంత ఖర్చుతో అమర్చి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు నివాసం ఉంటున్న వీధుల్లో, రద్దీ ప్రదేశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చందానగర్ సి.ఐ. పాలవెల్లి, డి. ఐ. రవికుమార్ ఆదేశాల మేరకు ఎస్. ఐ. ఆంజనేయులు సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో చందానగర్ ఎస్. ఐ. అంజినేయులు, క్రైమ్ జందార్లు శ్రీనివాస్ రెడ్డి, సాదిక్ అలీ, పద్మనాథంలతోపాటు గుడ్ సిటిజన్ అవార్డు గ్రహీత దొంతి సత్యనారాయణ గౌడ్, ఆయన కుమారుడు శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దొంతి కార్తీక్ గౌడ్, ఆనంద్ గౌడ్, నరేష్ పాల్గొన్నారు.

## త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్వామి వివేకనంద జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

వివేకానంద జయంతి కార్యక్రమాన్ని త్రినీటి విద్యాసంస్థల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు,గాంధీ గ్లోబల్ ట్రస్ట్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య హాజరై ప్రతి ఒక్క విద్యార్థి స్వామి వివేకానంద బోధనలు చదవాలని,స్వామి వివేకానంద అంతర్జాతీయ వేదికల పైన అనర్గళంగా భారతీయ సంస్కృతి,సాంప్రదాయాల గురించి ప్రసంగించేలా ప్రతి ఒక్క విద్యార్థి ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమంలో త్రినిటీ పాఠశాల డైరెక్టర్ %ద% ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జని మంజుల విద్యాసంస్థల చైర్మన్ కేవిబి కృష్ణారావు కౌన్సిలర్లు కాసర్ల మంజుల,కామిశెట్టి శైలజ గుప్తా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఘనంగా నేషనల్ యూత్ డే వేడుకలు

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 11 (ప్రజాగొంతుక ):

స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా టీమ్ హ్యూమానిటీ ఆధ్వర్యంలో కొండాపూర్ నారాయణ కాలేజీలో నిర్వహించిన జాతీయ యూత్ డే వేడుకల్లో ఫోరం ఫర్ ఐటీ అధ్యక్షుడు వినోద్ , ఆర్.ఎస్.ఎస్ విషయ సంపర్క్ ప్రచారక్ పాండే, బి.జె. వై.ఎమ్ స్టేట్ స్పోక్స్ పర్సన్ అమర్ యాదవ్ , నారాయణ కాలేజీ ఏజీఎం , అధ్యాపకులతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్చార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులందరికి నేషనల్ యూత్ డే శుభాకాంక్షలు తెలిపారు, మన దేశానికి యువత అమూల్యమైన సంపద అన్నారు. దేశ అభివృద్ది లో కీలక పాత్ర యువతదే అని అన్నారు.



# ప్రధానపార్టీ నాయకుల కనుసైగల్లో కబ్జాలు

స్వేచ్ఛగా కబ్జాచేస్తున్న ప్రభుత్వ భూమి రెవెన్యూ కింది స్థాయి అధికారులు కొన్నిటిని కూల్చివేసి కొన్నిటిని వదిలేసినారు



బోడుప్పల్ 12,13,వ డివిజన్లలో సర్వే నంబర్ 63/1, 63/26 నుండి 63/38 వరకు గల ప్రభుత్వ భూమిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఐదు రోజులు సెలవు ఉన్నందున అక్రమ కట్టడాలు భూకబ్జా లు జోరందుకున్నాయి, ఈ రెండు డివిజన్లో నాయకులు కనుసైగల్లోనే ప్రభుత్వ భూమి పూర్తిగా కబ్జాకు గురవుతుంది. బోడుప్పల్ నుండి మల్లాపూర్ వెళ్లే ప్రధాన రహదారి హెచ్ పి పెట్రోల్ బంక్ వెనుకాల కోట్ల విలువగల ప్రభుత్వ భూమి 63/1 సర్వే నెంబర్లు శుక్రవారం రాత్రి కబ్జా అంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12, 13, వ డివిజన్లలో ప్రభుత్వ భూమి ప్రయోజనాల కోసం ఉండాలి, ప్రభుత్వ భూములను ఆసరాగా చేసుకొని భూములను కొనుగోలు చేసి ప్లాట్ల వ్యాపారం సాగిస్తున్నారు. మరికొంత మంది వ్యాపారులు అధికారులను ప్రభావితం చేసే రాజకీయ నేతల అండదండలతో ఏకంగా ప్రభుత్వ భూమిని కొనుగోలు చేస్తున్నారు. అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి బోగస్ పాత్రలతో కోట్లకు దండుకుంటున్నారు . ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు.

# అట్టహాసంగా అక్షర సంక్రాంతి సంబురాల నిర్వహణ అభినందనీయం

పర్యాటక అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఎస్ కే ఆర్ కన్స్ట్రక్షన్ అధినేత సంకినేని కృష్ణారావు

ప్రజా గొంతుక న్యూస్, (జనవరి 11) సూర్యాపేట :






సూర్యాపేట సద్దుల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో అట్టహాసంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాల్లో మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో బతుకమ్మ ఘాట్ జనసంద్రమైంది. ఈసందర్భంగా ముగ్గుల పోటీలు, కోలాటం, పతంగులు ఎగురవేసే పోటీలు నిర్వహించారు. ఈ సంబరాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఎస్ కే ఆర్ కన్ స్ట్రక్షన్ అధినేత సంకినేని కృష్ణారావు, తెలంగాణ హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరికొత్తగా సంక్రాతి సంబరాలు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. తెలుగు ప్రజల ఆచార, సాంప్రదాయాలకు అనుగుణంగా సరికొత్త రీతిలో సంక్రాంతి కార్యక్రమాలు నిర్వహిస్తోన్న అక్షర ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ప్రశంసించారు. తెలుగు వారి సంస్కతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, వైజ్ఞానిక, సాంస్కతిక, సామాజిక, కళారంగాల్లో విశేష సేవలు అందిస్తున్నట్టు అక్షర ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి తెలిపారు. సంక్రాంతి సంబరాలను విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీలు, కోలాటం, పతంగుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి గుండగాని స్వర్ణలత, ద్వితీయ బహుమతి తీగలపల్లి సంధ్య, తృతీయ బహుమతి ఎం. పార్వతమ్మ, కన్ సొలేషన్ బహుమతి అలువాల రమాదేవి గెలుచుకున్నారు. అదేవిధంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న300 మందికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కోలాటం పోటీల్లో శ్రీ వెంకటేశ్వర గ్రూప్, పూజ గ్రూప్, భవాని గ్రూప్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. అనంతరం అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సరపు క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్, ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు యాస రాంకుమార్ రెడ్డి, కౌన్సిలర్లు ఎండీ. షఫీ ఉల్లా, వెలుగు వెంకన్న, లింగ్యానాయక్, అక్షర ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పు నాగయ్య, రుద్రంగి కాళిదాసు, యాస శృతి, ఉప్పు సంధ్య, నరాల తిరుమల్ రెడ్డి, కందాళ వెంకట్ రెడ్డి, ధరవత్ వీరాసింగ్, బత్తుల ఉపేందర్, సుభాష్ చంద్ర బోస్, వీర్లపాటి వెంకన్న, నజీర్ భాషా, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన పీఏసీ చైర్మన్ గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 11 (ప్రజాగొంతుక ):



కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి ఎన్టీఆర్ నగర్ కి చెందిన ఎస్ కె సోహైల్ అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు.ఈ క్రమంలో బాధితునికి ముఖ్య మంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ద్వారా రూ. 2,50,000/- రెండు లక్షల యాభై వేలు మంజూరయ్యాయి .ఈ సందర్భంగా మంజూరి పత్రాన్ని.చెక్కును బాధిత కుటుంబానికి శనివారం ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,దొడ్ల వెంకటేష్ అలతో కలిసి ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు.పేద ప్రజలు అనారోగ్యానికి గురి అయితే ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజు, ఖాదర్ బాయ్,బోయ కిషన్,మోజేశ్, భాస్కర్ , ఖలీమ్ ,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డైమండ్ టవర్స్ లో పర్యటించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి 11 (ప్రజాగొంతుక): శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి ప్రాంతంలోని మంజీరా డైమండ్ హైట్స్,మంజీరా పర్పుల్ టౌన్, మంజీరా డైమండ్ టవర్స్ గేటెడ్ కమ్యూనిటీలను సందర్శించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .అనంతరం గేట్డ్ కమ్యూనిటీ వాసులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తమ కాలనీలో ఎన్నాళ్లుగానో ఉన్న డ్రైనేజీకి అవుట్ లెట్ సమస్య, సీసీ రోడ్లు,స్టార్మ్ వాటర్ డ్రయిన్ లైన్ నిర్మాణం,మంజీరా డైమండ్ టవర్స్ ఈ బ్లాక్ సైడ్ గేట్ మూసివేయడం వల్ల రహదారి నిర్మానుషంగా ప్రాంతంగా మారిందని, దుష్ట తత్వాలు మద్యం సేవనానికి ఉపయోగిస్తున్నారని తెలియజేశారు.అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, మరియు విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వారికి వినతి పత్రం అందజేశారు.దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటుచేసి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీసీ రోడ్లు ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు.స్టార్మ్ వాటర్ డ్రయిన్ నిర్మాణం, మరియు పార్క్ అభివృద్ధి పనుల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతిపాదనల ప్రకారం అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేయించి ప్రజల కష్టాలను తొలగిస్తామని, కాలనీల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంజీర డైమండ్ టవర్స్ ప్రెసిడెంట్ ప్రసాద్ ,సెక్రెటరీ శ్యామ్ ప్రదన్ ,గేటెడ్ కమ్యూనిటీ వాసులు అతుల్, అంకుర్, నటేశాన్, గోవింద రాజు, సంతోష్, రజో, అన్నుమన్, సోమేష్, సీనియర్ నాయకులు సురేష్, రాజు, ,స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీ చైర్మన్ గాంధీని కలిసిన శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ కవిత ...



శేరిలింగంపల్లి ప్రతినిది, జనవరి (ప్రజాగొంతుక): శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ సిడిపిఓ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కవిత శనివారం చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలవతో సత్కరించి అంగన్వాడీ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసే పాఠ్యపుస్తకాలను, యూనిఫామ్ ను పీఏసీ చైర్మన్ గాంధీ ఆవిష్కరించారు. అంగన్వాడీ కేంద్రములో చదువుతున్న పిల్లలకు ఉచితంగా ఏక రూప దుస్తులు పాఠ్యపుస్తకాలు అందించడం జరుగుతుంది. మధ్యాహ్న భోజనం పథకం లో భాగంగా పిల్లలకు పౌష్టికాహారం ను నిర్ణిత సమయంలో అందించాలని, చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, అన్ని రకాల వసతులు కల్పిస్తూ, చక్కటి పరిశుభ్రమైన వాతావరణం కల్పిస్తూ చక్కటి విద్య ను అందించాలని చిన్న పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ను అందించాలని గాంధీ తెలిపారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

## పాల్గొన్న ముఖ్యమంత్రి సలహాదారులు శ్రీ వేం నరేందర్ రెడ్డి, ఎంపీ బలరాం నాయక్




ప్రజా గొంతుక/ కేసముద్రం /జనవరి /11కేసముద్రం మండల కేంద్రం లో జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ నందు కీర్తిశేషులు వేం చేన్న కృష్ణారెడ్డి, వేం పురుషోత్తం రెడ్డి గార్ల జ్ఞాపకార్థంగా ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి మోడ్రన్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిలుగా హాజరై, క్రీడజ్యోతి వెలిగించి ప్రారంభించిన లితెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు గౌ!! శ్రీ వేం నరేందర్ రెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌ!! పోరిక బలరాం నాయక్ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ,మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ధన్నసరి పిఎసిఎస్ చైర్మన్ మర్రి రంగా రావు,వద్దిరాజు కిషన్, పిసీసీ సభ్యులు దశ్రు నాయక్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మురళి, మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, బండారు దయాకర్, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకట స్వామి,ఏదెల్ల యాదవ్ రెడ్డి,నుణావత్ రాధా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, పిఈటిలు చెడుపెల్లి అయిలయ్య,శంకర్, రాజేందర్, అధికారులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, మాజీ ప్రజాప్రతినిధులు,క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# ఆర్మీ జీవితం ఎంతో గొప్పది...

## 20 సంవత్సరాల తర్వాత విరమణ పొందిన ఆర్మీ జవాన్ బోడిగం తిరుమల్ రెడ్డి




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం దేశానికి సేవ చేసే అవకాశం రావడం తమ అదృష్టం అని ఆర్మీ జవాన్ బోడిగం తిరుమల్ రెడ్డి అన్నారు.దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా,త్యాగం చేసి, దేశ సరిహద్దులో విధులు నిర్వహించి విరమణ అనంతరం స్వగ్రామానికి తిరిగి వచ్చిన వీరుడికి గ్రామస్తులు పూలమాలలు వేసి ర్యాలీ నిర్వహించి, శాలువాలతో సన్మానం నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు.జనగాం జిల్లా బచ్చన్నపేట మండలంలోని ఇటికాలపల్లి గ్రామానికి



చెందిన బోడిగం చంద్రరెడ్డి పుష్ప దంపతుల కుమారుడు బోడిగం తిరుమల్ రెడ్డి గత 20 సంవత్సరాల క్రితం ఉద్యోగ రీత్యా బార్డర్ సైనికుడిగా చేరి దేశ రక్షణలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని దేశ రక్షణే ధ్యేయంగా కుటుంబాన్ని వదిలేసి, 20 సంవత్సరాలుగా ఢిల్లీ,శ్రీనగర్, జమ్మూ,పఠాన్ కొట్, ఉత్తర ఖండ్, కార్గిల్నాసిక్ వివిధ రాష్ట్రాల్లో ఏ స్వార్థం లేకుండా,దేశ ద్రోహులను గడ గడ లాడించి అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసుకొని స్వగ్రామానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా సైనికుడు బోడిగం తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ.. సైనికుడిగావెళ్ళడానికి యువత ఎవరు కూడా సందేహించకూడదని ఒకప్పుడు తాను సైనిక ఉద్యోగానికి వెళుతున్నప్పుడు తమ తల్లి దండ్రులు చాలా భయపడి వెళ్ళవద్దు అన్నారని, దేశ రక్షణ చేయడం నా లక్ష్యం నేను ఎలాగైనా వెళతానని తిరిగి వస్తే యువతకు ఆదర్శంగా ఉంటాను, ప్రాణాలు అర్పిస్తే దేశానికి అర్పించనని గర్వంగా ఉండాలని తల్లి దండ్రులకు తెలియ జేయడం జరిగిందని తెలిపారు. దేశ రక్షణలో భాగంగా తనకు ఏ పని అప్పజెప్పినా సమర్థవంతంగా నిర్వహించి ఉన్నతాధికారుల మెప్పు పొంది,ఒక సైనికుడిగా పదవీ విరమణ పొందడం ఆనందంగా ఉందన్నారు. సైనికుడిగా ఈ ప్రయాణంలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.సైనికుడిగా పదవి విరమణ పొంది వచ్చిన నన్ను ఇంత అభిమానంగా సన్మానించిన గ్రామస్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చేనేత బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వం చేనేత, మరమగ్గాల కార్మికులు, అనుబంధ కార్మికుల సంక్షేమం కోసం రూ. 168 కోట్లతో చేనేత అభయహస్తం లో భాగంగా నేతన్న పొదుపు నిధి, నేతన్న భద్రత, నేతన్న భరోసా పథకాలను అమలు చేసేందుకు నిర్ణయించడం గొప్ప విషయమని పద్మశాలి సంఘం రాష్ట్రగౌరవఅధ్యక్షుడు,మార్కండేయ చేనేత సహకార సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు వేముల బాలరాజు అన్నారు. చేనేత అభయహస్తం పథకం



అమలుకు నిర్ణయించడం పట్ల బచ్చన్నపేట పద్మశాలి సంఘం నాయకులు బస్టాండ్ నుండి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ చేనేత, మరమగ్గాల కార్మికులకు నేతన్న పొదుపు పథకం యొక్క కాలపరిమితి 36 నెలల నుంచి 24 నెలలకు తగ్గించడం జరిగినది. ఇట్టి పథకంలో భాగంగా చేనేత కార్మికులు తమ యొక్క వేతనంలో 8% జమ చేస్తే, ప్రభుత్వ వాటా 16% జమ చేయడం జరుగుతుంది. అదే విధంగా మరమగ్గాల కార్మికులు తమ వేతనంలో 8% జమ చేస్తే, ప్రభుత్వ వాటా 8% జమ చేయడం జరుగుతుంది. కార్మికుని వాటా గరిష్టంగా రూ. 1200 జమ చేసుకోవడానికి అర్హులు. చేనేత, మరమగ్గాల కార్మికులకు నేతన్న భద్రత కింద కార్మికుడు ఏదైనా కారణం చేత మరణించిన వారి నామినీకి రూ. 5 లక్షలు విడుదల చేయడం జరిగినది. వృత్తిలో ఉండి వయసుతో సంబంధం లేకుండా ఉన్న కార్మికులకు ఇట్టి పథకం అమలు చేయడం జరుగుతుంది ఇట్టి పథకం ద్వారా చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ. 18000, చేనేత అనుబంధ కార్మికుల రూ. 6000 చొప్పున ప్రతి సంవత్సరం అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా సిద్దేశ్వర చేనేత సహకార సంఘం అధ్యక్షులుభేతివిమల , మచ్చ నరేందర్, వేముల మురళి , భేతికృష్ణమూర్తి, గుర్రపు బాలరాజు ,గుండె కేశవులు, తడ్కపల్లివిఠోబా ,గోలి బుచ్చిరాజు, వల్లాల శ్రీనివాస్ ,గణపురం నాగేష్, మచ్చ భాగ్యమ్మ, వేముల పద్మ, బాలకిషన్, విద్యనాథ్ ,మహాత్మ చారి, తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘం నూతన కమిటీ ఎన్నిక



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం చాకలి ఐలమ్మ పోరాట పటిమతో బచ్చన్నపేటలో మండల కేంద్రంలో రజక సంఘం నూతన కమిటీని నలభై మంది సభ్యులతో కూడిన నూతన రజక సంఘం కార్యవర్గ నియామకం జరిగింది.రజక సంఘం అధ్యక్షులుగా మినులాపురం చెన్నయ్య, ఉపాధ్యక్షులు పెనువెల్లి సురేష్ బాబు, దేవరకొండ మల్లేష్, మిల్లపురం సిద్ధులు, దేవరకొండ లింగయ్య , ప్రధాన కార్యదర్శిలు గా దేవరకొండ శ్రీనివాస్, పోచంపల్లి వెంకటేష్,కోశాధికారి మిల్లపురం రాజు,సలహాదారులు పోచంపల్లి రమేష్ బాబు,పోచంపల్లి శ్రీనివాస్(బొంబాయి), దేవరకొండ బలరాం,యూత్ ప్రెసిడెంట్ పెల్లిమెల్లి భరత్ , రజక సంఘం గౌరవ అధ్యక్షులుగా, కమిటీ సమన్వయకర్త మినలాపురం సిద్ధులు ను ఎన్నుకున్నారు. చాకలి ఐలమ్మ పేరు మీద బచ్చన్నపేట వీరనారి చాకలి ఐలమ్మ అనే పేరు,మీద నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇకనుండి ఈ సంఘానికి సంబంధించిన కార్యకలాపాలు కొనసాగిస్తామని సంఘానికి సంబంధించిన డబ్బులు లెక్కలు ఒక కమిటీ ఏర్పాటు చేసి దానిపై పూర్తి సమగ్ర విచారణ జరిపిస్తామని రాబోయే కాలంలో సంఘం అభివృద్ధి కోసం రజకుల సమస్యలపై పోరాటం చేసి రజకుల హక్కులపై కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించరు.ఈ కార్యక్రమంలో, మినులాపురం కనకయ్య, పోచంపల్లి అంజయ్య, మినులాపురం శ్రీధర్, దేవరకొండ మల్లేష్,మేడ్చల్ మీ వెంకటయ్య,మినలాపురం రవి, మినలాపురం సాయిలు, మినలాపురం శ్రీహరి, మినలాపురం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# మార్కండేయ జయంతికి విరాళం అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండల కేంద్రంలో మార్కండేయ జయంతిని పురస్కరించుకొని తన వంతు సహకారంగా బచ్చన్నపేట పద్మశాలి సంఘానికి సామాజిక సేవ కార్యకర్త, కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యానాథ్ 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో వేముల బాలరాజు, మచ్చ నరేందర్ ,గుర్రపు బాలరాజు, భేతి కృష్ణమూర్తి ,వేముల మురళి ,శ్రీ రామ్ శ్రీహరి గోలి బుచ్చిరాజు ,మామిడాల పాండు, వల్లాల శ్రీనివాస్ ,గణపురం నాగేష్, వేముల రాములు ,కుడికాల లక్ష్మణ్ వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు బాలకిషన్ గౌడ్, మహాత్మ చారి పాల్గొన్నారు



# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు భరోసా...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేతుల మీదుగా గోపాల్ నగర్, పలు గ్రామాలకు చెందిన బాధితులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా అన్ని పథకాలు అమలు చేస్తూ ఇది ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం అని నిరూపించుకుందని అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు అమ్ రాజ్ భాగ్యలక్ష్మి, ఆముదాల మల్లారెడ్డి,గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్, ఆగయ్య గౌడ్, పస్తం పోశయ్య, వద్ది ఎల్లయ్య ,చింతల కర్ణాకర్, కళ్యాణ్ రామ్, గంగరబోయిన ఐలయ్య, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.